విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

మచిలీపట్నం వడ్రంగి పనివారల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర, మచిలీపట్నం : స్థానిక జగన్నాథపురం జగన్నాథ స్వామి దేవాలయంలో మచిలీపట్నం వడ్రంగి పనివారల నూతన సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. సంఘం అధ్యక్షులుగా కోర గంటి కాంతారావు, ప్రధాన కార్యదర్శిగా పరస లక్ష్మి నారాయణలను ఎన్నుకోగా, వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ నూతన కార్యవర్గం సంఘ అభివృద్ధికి కృషి చేయాలని 500 మంది సభ్యులు కలిగిన మచిలీపట్నం వడ్రంగి పని వారలసంఘం ఆదర్శంగా నిలవాలని ఆయన తెలిపారు. పనిలో నీతి నిజాయితీగా వ్యవహరించి గృహ నిర్మాణదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజు, వడ్రంగి పనివాళ్ళు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు , దివ్యాంగులకు రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర, పెడన : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పేరిశెట్టి నాగరవి ఆధ్వర్యంలో కప్పలదొడ్డి కైలాస పుర మందిరం వారి మిత్రులు యక్కల సురేష్ గారి అబ్బాయి సాయి సంతోష్ జయంతి సుబ్బలక్ష్మి, బోనగిరి నాగకుమార్, పేరిశెట్టి నాగరవిలఆర్థిక సౌజన్యంతో కప్పలదొడ్డిలోని ఒంటరి చేనేత కార్మికులకు మరియు దివ్యాంగులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షుడు పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ మనం సాయం చేయగల స్థాయిలో మనం ఉన్నప్పుడు తప్పనిసరిగా అవసరమైన వారికి సహాయ సహకారాలు అందివ్వాలని ఆకాంక్ష ను వెలిబుచ్చారు. మానవత ప్రధాన కార్యదర్శి కాగిత సాంబశివరావు చేనేత కార్మికులు ఎంతోనైపుణ్యంకల కార్మికులని చేనేత పనుల వల్ల తరచూ అనారోగ్యంతో వారు భాధపడుచున్న విషయం మనకీ తెలిసిందే. ఈకార్యక్రమంలో గ్రామస్తులు బూసం సాయిబాబు, బళ్ళ నాగేశ్వరరావు, మరకా విఘ్నేశ్వరావు పేరిశెట్టి నాగవర ప్రసాద్, పేరిశెట్టి సాయి, బూసం శ్యామల రావు, యక్కల పీతాంబరరావు, పేరిశెట్టి ఘంటేశ్వరావు, భాస్కరరావు, కోటేశ్వరరావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర, కూచిపూడి : గొట్టిపాటి సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూచిపూడి శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రూప ఆర్థోపెడిక్ జాయింట్ రీప్లేస్మెంట్ హాస్పిటల్ (విజయవాడ) వైద్య నిపుణుల సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 527మందికి పరీక్షలు నిర్వహించారు. ఆ హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ & జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ ఎం వి హరిప్రసాద్ తోపాటు స్పైన్ సర్జన్ డాక్టర్ కే.వీ.రామకిషోర్, ఎమ్.ఎస్. లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ వశిష్ట, డి ఎన్ బి (ఆప్తాల్) ఆప్తమాలజీ డాక్టర్ ఎన్ వేణు పర్యవేక్షణలో ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్, కంటి పరీక్ష, వెన్ను ముక పరీక్షలు నిర్వహించారు. బి.ఎం.డి. పరీక్ష ఉచితంగా చేశారు. మందులు పంపిణీ చేసి మెరుగైన చికిత్స కోసం హాస్పిటల్.కు.సిఫార్సు చేశారు. గొట్టిపాటి సాయి ఆధ్వర్యంలో కొనసాగిన ఈ శిబిరాన్ని గుడివాడ డి.ఎస్.పి ధీరజ్ వినీల్ ప్రారంభించగా పామర్రు సీఐ వి సుభాకర్, కూచిపూడి ఎస్ఐ పి శిరీష, ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, వంగవీటిశంతన్ కుమార్, మొవ్వ మండల వైఎస్సార్సీపి అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, కూచిపూడి రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు కొండవీటిఅమరబాలేశ్వరరావు తదితరులు పాల్గొనగా మొవ్వ, ఘంటసాల, పమిడిముక్కల మండలాల నుంచి రోగులు తరలివచ్చారు.

రామలింగేశ్వరునికి ఆరుద్ర నక్షత్ర అభిషేకాలు

విశాలాంధ్ర, కూచిపూడి : కూచిపూడిలో శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో మార్గశిర బహుళ తదియ ఆదివారం శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర కలసి వచ్చిన సందర్భంగా వేకువ ఝామునరెండుగంటల నుంచి రామలింగేశ్వరునికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు చింతలపాటి రామకృష్ణ (ఉయ్యూరు) ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, మహన్యాసం, పంచామృతాలు, పండ్ల రసాలు, విభూది, గంధం, పసుపు, కుంకుమలతో రుద్రాభిషేకాలు, పుష్పాలు, బిళ్వపత్రాలతోఅష్టోత్తరనామ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అర్చకులు పెనుమూడి పూర్ణచంద్రశేఖర శర్మ భక్తుల తరపున ఆరుద్ర నక్షత్ర అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి కూచిపూడి పెదపూడి తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

సెల్ ఫోన్‌ను యజమానికి అప్పగింత

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ గ్రామానికి చెందిన పెనుమాలురాజుఅక్టోబరు 17వ తారీఖున పోగొట్టుకున్న సెల్ ఫోనును అందజేసినట్లు ఆదివారం కూచిపూడి ఎస్ఐ పి శిరీష తెలిపారు. ఉయ్యూరు నుంచి మొవ్వకు కరకట్ట మీదుగా వస్తుండగా మార్గ మధ్యంలో వీరంకి వద్ద పోయింది. అప్పట్లో కూచిపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేపట్టారు. అయితే ఎస్ఐ పి శిరీష. ఆధ్వర్యంలో సి. ఈ. ఐ.ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో కనుగొని బాధితులకు అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు.

ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు మృతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : జలవనరుల శాఖలో సుదీర్ఘ కాలంగా అసిస్టెంట్ ఇంజనీర్‌గా (ఏఈ) సేవలందించిన పులిగడ్డ గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. గత ఏడాది తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటూ స్వగృహంలో కోలుకుంటున్న ఆయన నాలుగు రోజుల క్రితం మరోసారి అనారోగ్యానికి గురయ్యారు. అనంతరం విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం కన్నుమూశారు. వెంకటేశ్వరరావు మృతితో పులిగడ్డతో పాటు అవనిగడ్డ మండలంలో విషాదం అలుముకుంది. ఆయన పార్థివదేహాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆయన తనయుడు మండలి వెంకట్రామ్ సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు వెంకటేశ్వరరావు మృతికి ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణా పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్లు నిడమనూరు దిలీప్ కుమార్, బండ్రెడ్డి నాగ మల్లికార్జున రావు, అయినంపూడి భానుప్రకాష్, ఇరిగేషన్ ఈఈ రావెళ్ల రవికిరణ్, పాల్గొన్నారు.

ఏకగ్రీవాలపైనే దృష్టి!

- మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం అవుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల
- పట్టణంలో కలసి ఉన్న ప్రాంతాలను కలుపుకొని ఎన్నికలు నిర్వహణ
- ఇప్పటికై వార్డు నాయకులతో మంతనాలు
- చైర్మన్ రేసులో తెలని లెక్కలు

విశాలాంధ్ర - గుడివాడ : 12 సంవతరాలుగా గుడివాడ పురపలక సంఘం (మున్సిపల్) ఎన్నికలు జరగకుండా వార్డులో ప్రజా ప్రతినిధుల లేకుండానే వైసిపి, టిడిపిలు పాలన కొనసాగించాయి. గతంలో టిడిపి 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత జరగవలసిన ఎన్నికలు వాయిదా పడ్డాయి. 2021లో రాష్ట్ర వ్యాప్తాంగా మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరిగినప్పటికి గుడివాడ మున్సిపల్ ఎన్నికలు జరగలేదు. దానికి ప్రధాన కారణం వైసిపి హయంలో 36వార్డులకు జరగవలసిన మున్సిపల్ సయమంలో 6 గ్రామలను వీలినం చేస్తు ఎన్నికలకు స్దిం అయ్యారు. దీనిపై అప్పటి టిడిపి ఇన్‌చార్జి నేటి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ,చైర్మన్ రావి వెంకటేశ్వరరావు నేతృత్తంలో టిడిపి నాయకులు దింట్యాల రాంబాబు, ముళ్ళపూడి రమేష్‌లు కోర్టును అశ్రయించారు. ఎన్నికల్లో వైసిపి కొన్ని వార్డులో అసంపూర్తిగా చేస్తు ఇష్టను సారంగా వార్డులు విభజించి లాభపడేలా చేయడం వల్ల ప్రజలకు పాలన సరిగా అందదని, గ్రామల వీలినం పేరుతో వైసిపి నాటకలు అడుతుందని కోర్టు నుండి ఎన్నికలు జరగకుండ కోర్టు నుండి స్టే తీసుకు వచ్చారు. అప్పటి రాష్ట్ర మంత్రి కొడాలి నాని కూడ దీనిపై స్పందించకుండ స్టేను వికేట్ చేయించలేదు. ఎన్నికలు జరిగితే ఖర్చు పెట్టుకోవసి వస్తుందని, పైగా కొంత మందికి చైర్మన్ పదవి ఇస్తామని చెప్పడం, కొన్ని సంఘటనలతో వాటిని వారికే కేటాయించలేక మున్సిపల్ ఎన్నికలకు కొడాలి నాని మొగ్గు చూపలేదని వైసీపీ నాయకులే చర్చికుంటున్నారు. తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడాలి నాని, ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము చేతిలో ఘరంగా ఓడిపోవడం, ఆ తరువాత అయన గుడివాడ నుండి వెళ్ళిపోవడం, ఆసుప్రతిలో ఆపరేషన్ చేయించుకోవడం, కేసు నమోదు అవడం జరిగిపోయాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం 2026లో మెదటి రెండు నెలలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిగ్నలు ఇవ్వనుంది. దీనికి సంబందించిన కేసు ఇంకా కోర్టులోనే ఉంది. అయితే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కేసును వికేట్ చేయించి, 36 వార్డులకు పట్టణ శివారులో ఉన్న కొన్ని ప్రాంతాలను కలపుకొని ఎన్నికలకు వెళ్ళేందుకు సమయత్తం అవుతున్నట్లు వెనిగండ్ల విశాలాంధ్ర ప్రతినిధికి తెలిపారు. అయితే కోర్టులో కేసును వికేట్ చేయిస్తే 6నెలలో ఎన్నికలు నిర్వహించుకోవచ్చు అనేది టిడిపి వర్గాల సమాచారం. గతంలో వైసిపి అవలంభించి విధంగా ఎక్కువ శాతం ఎకగ్రీవాలు అవుతాయని, వైసిపి ఎన్నికల్లో పోటి చేయదు అనే వాదన కూడా వినిపిస్తుంది, అయితే ఇటీవల వైసీపీ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి అనుచరుడు దుక్కిపాటి శశిభూషన్ ఇప్పటికే గ్రామలలో పర్యటిస్తూ, కార్యకర్తలను కలసుకొని పంచాయితీ, తరువాత జరిగే ఎన్నికల్లో వైసీపీ సత్తా చాటుదామని చెబుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

చైర్మన్ అభ్యర్థి విషయంలో గందరగోళం

ముఖ్యంగా చైర్మన్ అభ్యర్థి విషయంలో కొంత గందరగోళం వినిపిస్తుంది. కొంత మంది బిసిలకు అంటు, మరీ కొంత మంది ఎస్‌సిలకు, లేదా జనరల్‌గా ఎవరైన పోటి చేయవచ్చు అనే ప్రచారం జరగుతుంది. ఈ ఎన్నికలను సమర్ధవంతం నిర్వహించి, అధికార పార్టీ మన్నలను పొందాలనే అలోచనలతో ఎమ్మెల్యే వెనిగండ్ల ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా గుడివాడలో మళ్ళీ రాజకీయ వేడి ప్రారంభం అయే సూచనలు కనిపిస్తున్నాయి.

ఏపీఎన్జీఓ చల్లపల్లి యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడిగా పివి.మాధవేంద్రరావు, సహాధ్యక్షునిగా బ్రహ్మోనందరావు

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(ఏపీఎన్జీవో) చల్లపల్లి యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నికలు చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం జరిగాయి. చల్లపల్లి యూనిట్ అధ్యక్షునిగా పి.వి. మాధవేం ద్రరావు, సహాధ్యక్షునిగా పూసపాటి బ్రహ్మోనందరావు, ఉపాధ్యక్షులుగా జి.వి.రమణ, ఎం.రాజకుమారి, వై.శ్యాంసన్ బాబు, కార్యదర్శిగా సిహెచ్విడి.ప్రసాదరావు, సహాయ కార్యదర్శులుగా జి.రాంబాబు, ఎ. శ్రీనివాసరావు, అబ్దుల్ వాజిద్, వై.శివనాగలక్ష్మి, కోశాధికారిగా కె. రామకోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా కె.రవిఅంకినీడుప్రసాద్, పి.విష్ణు, ఎస్. నాగలక్ష్మి, వై.నాగలక్ష్మి, వి.లావణ్యలు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జి.వెంకటేశ్వర్లు, ఓగిరాల నాగమల్లేశ్వర రావు, చెరుకూరి శ్రీనివాసరావు, కె.ద్రాక్షాయణి, టి.శ్రీనివాసరావులు ఎంపికయ్యారు. ఎన్జీవో యూనిట్ కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకూరి. శ్రీనివాసరావు, ఏ.వెంకటేశ్వరరావులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. డీపీవో కార్యాలయ ఏవో వి.సీతారామయ్య పరిశీలకునిగా వ్యవహరించగా, అవనిగడ్డ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు బి.రాజేం ద్రకుమార్ ఎన్నికల అధికారిగా, శిర్విశెట్టి సురేష్కుమార్ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతన కార్యవర్గం మూడేళ్లపాటు పదవిలో ఉంటుంది. కొత్త కార్యవర్గాన్ని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట సుధాకరరావు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం రామానగరం గ్రామానికి చెందిన గంజాల శ్రీను అనే నిరుపేద దివ్యాంగుని కుటుంబానికి రావెళ్ల కృష్ణ సేవాసమితి చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ రూ.10వేల సాయాన్ని అందచేశారు. అంగవైకల్యంతో 15 సంవత్సరాల నుంచీ పనులు చేసుకోలేని స్థితిలో ఉన్న శ్రీనుకు తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతిచెందగా, అమాయకంగా ఉండే ఇద్దరు అక్కలు ఉన్నారు. కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న ఉదయ్ కుమార్ స్పందించి తనవంతు బాధ్యతగా రూ.10వేల సాయాన్ని అందించారు. సేవాసమితి అధ్యక్షుడు, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, నీటిసంఘం అధ్యక్షుడు గొరిపర్తి సుబ్బారావు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, నేతలు జన్ను నాంచారయ్య, ముమ్మనేని సన్నీ తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరునిసన్నిధిలో కృత్తికామండలవేద పారాయణం

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన వేద పండితులు, ఘన పాటీల ఆధ్వర్యంలో నిర్వహించిన వేదపారాయణ శ్రవణానందకరంగాసాగింది. కంచి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి సూచనలతో కార్తీక మాసంలోని కృత్తికా నక్షత్రం నుంచి 41 రోజులు మండల దీక్షగా కొనసాగిస్తున్న కృత్తిగామండలవేద పారాయణలో కూచిపూడి అగ్రహారంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించారు. ఆర్ష విద్యా పరిశోధన పరిషత్ అధ్యక్షులు కప్పగంతు వేంకట శివ సీతారామ శర్మ పర్యవేక్షణలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి కార్యదర్శి భాగవతుల బాలకృష్ణ ప్రసాద్, కోశాధికారి జోశ్యులనాగజగన్ మోహన్ రావు, ఉపాధ్యక్షులు పసుమర్తి నారాయణమూర్తి, సంయుక్త కార్యదర్శి భాగవతుల శరత్ చంద్ర, సభ్యులు వేదాంతం రాధేశ్యాం, భాగవతుల బుజ్జిబాబు సహకారంతో విశ్రాంతి ఉపాధ్యాయులు చింతలపాటిరామకృష్ణ (ఉయ్యూరు) పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పఠనం వినటానికి కూచిపూడి పరిసర గ్రామాల నుంచి ఔత్సాహికలు తరలివచ్చారు.

రౌడీ షీటర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్

విశాలాంధ్ర-గుడివాడ : రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో ఉండి రౌడీషీట్ తొలగించుకోవలని రూరల్ ఎస్.ఐ చంటిబాబు అన్నారు. ఆదివారం స్థానిక తాలుకా పోలీసు స్టేషన్‌లో స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గుడివాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.

ఎమ్మెల్యే వర్లకు గోగం బృందం స్వాగతం

విశాలాంధ్ర-పెదపారుపూడి : భూషణగుళ్ల గ్రామానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా విచ్చేస్తున్న విషయం తెలుసుకున్న టిడిపి నాయకుడు గోగం రామారావు బృందం స్థానిక సచివాలయ సెంటర్లో మొదటగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో గ్రామ సమస్యలపై దృష్టి సారించినట్లు గోగం ఆదివారం వివరించారు. ఈ కార్యక్రమంలో గోవాడ రాంబాబు, దొండపాటి ప్రవీణ్, గోగం వీరరాజు, దొండపాటి రాంబాబు, వంపుగల సుభోస్, తదితరులు పాల్గొన్నారు.

ముదునూరులో ఇంటింట సర్వే

విశాలాంధ్ర,ఉయ్యూరు : ముదునూరులో వైద్య, ఆరోగ్య సిబ్బంది ఆదివారం ఇంటింట సర్వే నిర్వహించి జ్వరం, ఇతర వ్యాధులు, అనారోగ్యంతో ఉన్నవారి గురించి ఇంటింట సర్వేనిర్వహించారు. గ్రామంలో స్క్రబ్ టైఫాస్ బారిన పడి ఒకరు ఈనెల 4న మృతిచెందడం కలకల రేపింది. జ్వరం, విరేచనాలు. వాంతులతో బాధపడుతూ మచిలీపట్నం, విజయవాడ ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందాడు. లక్షణాలను బట్టీ పరీక్ష చేయగా అతనికి స్క్రబ్ టైఫస్ పాజిటివ్ అనితేలింది. దీంతో జిల్లా వైద్యాధికారి పి.యుగంధర్ శనివారం గ్రామంలో పర్యటించి మృతుని కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకుని, ఇతరులను ఆరాతీసి, మరెవరైనా జర్వం, ఇతర లక్షణాలతో బాధపడుతున్నవారి గురించి గ్రామంలో ఇంటింట సర్వే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆమేరకు సిబ్బంది ఆదివారం 700 గృహాలు సర్వేచేసి, జ్వరాలతో బాధ పడేవారు ఉన్నారా? అని రెండు వేల మందిని ఆరాతీసి వివరాలు సేకరించగా కేవలం నలుగురు మాత్రమే జ్వరంతో బాధపడుతున్నట్టు తేలిందని కాటూరు పిహెచ్సీ వైద్య అధికారి ఎస్. శివరామకష్ణ తెలిపారు.

పాలడుగుకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అభినందనలు

విశాలాంధ్ర,ఉయ్యూరు : ముదునూరు ప్రాథమిక వ్యవసాయ సహకారం సఘం మాజీ అధ్యక్షుడు పాలడుగు సత్యనారాయణను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అభినందించారు. సంఘం నూతన అధ్యక్షుడిగా పాలడుగు పేరు ప్రతిపాదించడం పట్ల పలువురు టీడీనాయకులు ఎమ్మెల్యేను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అధ్యక్షుడుగా మరలా త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో పార్టీ మండల అధ్యక్షుడు కుటుంబరావు, మాజీ సర్పంచ్ జ్ఞానశేఖర్, నాగరాజు, రవితేజ, మహేశ్, చినఓగిరాల పీఏసీఎస్ అధ్యక్షుడు పాలడుగు రామకృష్ణ, సాయి, మహేశ్ ఇతర నాయకులతో కలసి సత్యనారాయణ ఆదివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.

మారనున్న గన్నవరం రూపు రేఖలు : యార్లగడ్డ

విశాలాంధ్ర గన్నవరం : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషితో గాంధీబొమ్మసెంటర్ నుంచి ఆగిరిపల్లిరోడ్డు వరకు డ్రైనేజీ నిర్మాణం పనులు ఆదివారం వేగంగా జరుగుతున్నాయి. గన్నవరం రూపురేఖలు మారుతున్న దృఢ సంకల్పంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని యార్లగడ్డ అన్నారు. పలు గ్రామాల్లో కాలనీలు ఇప్పటికీ డ్రైనేజీ నిర్మాణం లేకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగికి ప్రజా సమస్యలే ముఖ్యం

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రతి ఉద్యోగి ప్రజా సమస్యల పట్ల మంచి అవగాహనతో ఉంటే అందరూ ఆ ఉద్యోగిని ఆదరిస్తారని తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి అన్నారు. సోమవారం తాడంకి సచివాలయంలో గ్రేడ్ 1 కార్యదర్శిగా పనిచేస్తున్న ఇస్లావత్ భవాని కి పదోన్నతి పొందారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవానీకి డిప్యూటీ ఎంపిడిఓ గా తిరువూరు నియోజవర్గంలోని ఏ కొండూరు బదిలీపై వెళున్నారని తెలిపారు .ప్రజలు సచివాలయం సిబ్బంది అందరూ భవాని ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ కార్యదర్శి నాగుల్ మీరా యుఎఫ్ఆర్టీఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ బి జోగేశ్వరరావు మరీదు సాంబశివరావు సాకే రాములమ్మ పాల్గొన్నారు.

అమ్మవారికి కాగిత దంపతుల పట్టు వస్త్రాలు

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలో వేంచేసి ఉన్న పైడమ్మ తల్లి అమ్మవారికి పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శిరీష దంపతులు సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ కార్యనిర్మాణ అధికారి గోవాడ వెంకటకృష్ణారావు ధర్మకర్తల మండలి సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభ స్వాగతంతో పలికి ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని వివరించారు. అమ్మవారి చల్లని దీవెనలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు. జాతర మహోత్సవాలు ఆదివారం నాలుగో రోజుకు చేరుకోవడంతో సిడిబండ్ల సందడితో ఆలయ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడు లు తీర్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పెడన జడ్పిటిసి అర్జా వెంకట్ నగేష్, టిడిపి అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, చందన. నారాయణ రావు, వెలికట్ల ప్రసాద్, పరసా జితేంద్ర, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతర మహోత్సవాలపై డీఎస్పీ సమీక్ష

విశాలాంధ్ర-పెడన : పట్టణంలో వేం చేసి ఉన్న పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా 9 వ రోజు శిడిబళ్ళు ఏర్పాటు చేసే నిర్వహకులతో మచిలీపట్నం డి.ఎస్.పి చప్పిడి.రాజా ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 12వ తేదీన జరిగే జాతర ఉత్సవాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా పోలీసులకు సహకరించాలని నిర్వాహకులకు సూచించారు. 12 వ తేది జాతర మహోత్సవాలకు 250 మంది పోలీస్ సిబ్బంది, డ్రోన్ కెమేరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని చప్పిడి రాజా స్పష్టం చేశారు.

తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాలలో మహిళలకు పెరటి తోట ప్రాధాన్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు కలసి ఏ.సంధ్యారాణి, పాల్గొని పార్వతి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పెరటి తోటలు, స్థానిక మహిళలు తో సందర్శించారు. నరసరావుపేట విద్యార్థులు పెరటి తోట వల్ల ఉపయోగాలు, పర్యావరణానికి కలిగే మేలులు, తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం పొందే విధానం వంటి అంశాలను వివరించారు. మహిళలకు ఏ.సంధ్యారాణి తమ అనుభవాలను కూడా పంచుకున్నారు. బాపట్ల నుండి వచ్చిన ఇన్ ఛార్జిలు సి. సంధ్యారాణి , ఏ. సువర్ణలత కె. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

దాసు కుటంబానికి ఎమ్మెల్యే యార్లగడ్డ పరామర్శ

విశాలాంధ్ర-గన్నవరం : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు కనకవల్లి దాస్ కుటుంబ సభ్యులను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే వెంకట్రావ్ వేలేరు గ్రామంలోని దాస్ ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దాస్ కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దారి మధ్యలో రైతులను కలసి దాన్యాని కొనుగోలు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచచారు. ఈ కార్యక్రమంలో వేలేరు పిఎసిఎస్ అధ్యక్షులు అవిర్నేని భవాని శంకర్, కాకులపాడు డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, కాంతారావు, టిడిపి నాయకులు చలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జలధీశ్వరుని సేవలో ఎమ్మెల్యే తాతయ్య దంపతులు

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాలలోని శ్రీ బాలపార్వతి సమేత జలదీశ్వరుని ఎమ్మెల్యే శ్రీ రామ్ తాతయ్య, సతీమణి శ్రీదేవి, కుమారుడు కృష్ణ పవన్, శ్రీదేవి తల్లి తండ్రులు చింతా వెంకట జనార్ధనరావు, విశాలాక్షి దంపతులు ఆదిదంపతులను దర్శించి పూజలు చేశారు.

సినారే కళాపీఠం రాములుకు ఎమ్మెల్యే సత్కారం

విశాలాంధ్ర-అవనిగడ్డ : మహాకవి డాక్టర్ సీ.నారాయణరెడ్డి కళాపీఠం వ్యవస్థాపకులు మల్లికేడి రాములును ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. తెలంగాణా రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కోట మండలం రాచాలపల్లికి చెందిన మల్లికేడి రాములు ఆదివారం అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధప్రసాదును మర్యాదపూర్వకంగా కలిశారు. బుద్ధప్రసాద్ ఉమ్మడి రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రిగా ఉన్నపుడు కలిగిన పరిచయంతో రాములు అవనిగడ్డ వచ్చి ఎమ్మెల్యేను కలిసి గత స్మృతులు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాములును ఆయన ఆత్మీయపూర్వకంగా సత్కరించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవరుగా పని చేసి ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందుకున్న రాములు డాక్టర్ సీ.నారాయణరెడ్డికి డ్రైవరుగా సినారే ప్రోత్సాహం, సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాములు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో తమకున్న పరిచయంతో బుద్ధప్రసాద్ తనను సాహిత్యపరంగా నిత్యం ప్రోత్సహించే వారని తెలిపారు. సినారే జయంతి జులై 29వ తేదీ నిర్వహిస్తూ కళాకారులకు, రచయితలకు సినారే పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

గృహప్రవేశాలు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం భట్ల పెనుమర్రు గ్రామంలో గత నెలలో చదువుల లక్ష్మి ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగాకాలిపోవడంతో నిర్వాసితులైన ఆ కుటుంబ సభ్యులకు ఆదివారం అంతర్జాతీయఅహమ్మదీయ ముస్లిం కమ్యూనిటీ హ్యుమానిటీఫస్ట్ సభ్యులఆధ్వర్యంలో గృహ ఉపకరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఇన్చార్జి మహమ్మద్ యాకూబ్ పాషా తో పాటు భట్ల పెనుమర్రు ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ మౌలాలి పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధ్యాయులకు ఆటలపోటీలు

విశాలాంధ్ర, విస్సన్నపేట : మండలస్థాయి ఉపాధ్యాయుల ఆటలపోటీలను సోమ, మంగళవారాల్లో మండలంలోని నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు ఎం.రమేష్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని చుట్టగుంట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 8వ తేదీన సోమవారం 8.00నుండి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బి వెంకట్రావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. చుట్టగుంట రామాలయం రోడ్, గులామొహిద్దీన్ నగర్ కొండ ప్రాంతం, బిఎస్ఎన్ఎల్ క్వార్టర్స్, ఎస్ బిఐబిల్డింగ్, టి.వెంకటేశ్వరావు వీధి, మారుతీ నగర్ ఏలూరు రోడ్, మైహోమ్ అపార్ట్మెంట్స్, ఎస్ ఆర్ ఆర్ కాలేజీ ఏరియా, కాలేజీ వెనుక కాలువ గట్టు, ఓల్డ్ మలేరియా ఆఫీస్ రోడ్, హిందీ కాలేజీ రోడ్, దుగ్గిరాల బలరామ కృష్ణయ్య వీధి, మారుతీ నగర్ పాత సెవెన్ టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్, మాసల వీరన్న వీధి, కోకా కోలా వీధి, మారుతీ నగర్ ఏలూరు రోడ్ ఏరియాలలో విద్యుత్ సరఫరా ఆపబడునని తెలిపారు. ఈ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

సాయుధ దళాల సేవలు అజరామరం

పతాక నిధికి విరాళాలు అందించడం మన బాధ్యత
ఇంచార్జి కలెక్టర్ ఎస్.ఇలక్కియ

విశాలాంధ్ర-విజయవాడ: దేశ రక్షణకు ప్రాణాలను అర్పించిన సైనికకుల సేవలలు వెలకట్టలేమని సాయుధ దళాల నిధికి తోచిన సహాయం మాజీ సైనికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఇంచార్జ్ కలెక్టర్ సాయుధ దళాల పతాక నిధికి విరాళం అందించి జిల్లా సైనిక సంక్షేమ అధికారి నుండి పతాకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో సైనికులకు మాజీ సైనికులకు వారి కుటుంబ సబ్యులకు పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారన్నారు. దేశ రక్షణకై పోరాడి ఆసువులుబాసిన సైనికుల నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. దేశ గౌరవాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో ధైర్యంగా పోరాడి వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు అండగా నిలిచే సంకల్పంతో 1949 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తేదిన సాయిధ దళాల పతాక దినోత్సవాన్ని పాటిస్తున్నామన్నారు. భారత సైనికులు మొక్కవోని దీక్షతో చూపుతున్న దేశభక్తి సాహసం త్యాగాల పట్ల దేశం గర్విస్తుందన్నారు. పాకిస్తాన్ చైనాలతో జరిగిన , కార్గిల్ యుద్ధ పోరాటం ముంబై తాజ్ హెూటల్ పై దాడి ఇటీవల కాశ్మీర్ లో పర్యాటకుల పై ముష్కరుల దాడి కి సమాధానం గా ఆపరేషన్ సింధూర్ వంటి సంఘటనలతో పాటు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భారత జవానుల ధైర్యసహసాలు తెగువకు జాతి యావత్తు గర్విస్తుందన్నారు. ఆయా సమయాలలో ఎంతో మంది జవానులు వీరమరణం పొందరన్నారు. నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే అందుకు కారణం మన సైనికుల రక్షణే కారణమన్నారు. దేశ రక్షణలో పాటుపాడుతున్న ప్రతి సైనికునికి మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. వారి రుణం తీర్చుకునే అవకాశం పతాక దినోత్సవం కల్పించిందన్నారు. వీర మరణం పొందిన సైనికుల తల్లిదండ్రులు, వితంతువులు అయిన భార్య పిల్లలకు మనకు తోచిన రీతిలో స్పందించి జిల్లా ప్రజలు వ్యాపార వేత్తలు పారిశ్రామిక వేత్తలు విద్యాసంస్థలు విరివిగా విరాళాలు అందించాలని ఇలాక్కియ పిలుపు ఇచ్చారు. జిల్లా సైనిక సంక్షేమ అధికార సర్వస్ లెఫ్టినెంట్ కమాండర్ కె. కళ్యాణ వీణ మాట్లాడుతూ యుద్ధ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారి సంరక్షణకు సామాజంలో ప్రతి ఒక్కరూ ఇతోదిక సహాయం అందిస్తే గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు అండగా ఉన్నట్లవుతుందన్నారు. గుండె జబ్బులు క్యాన్సర్ జాయింట్ రీప్లే స్మెంట్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేని మాజీ సైనికులకు ఈ విరాళం ద్వారా సహాయం అందించే అవకాశం ఉందన్నారు. పతాక నిధికి అందించే విరాళాలలకు ఆదాయ పన్ను రాయితీ లభిస్తుందని, స్వచ్ఛందంగా విరాళాలు అందించేందుకు ముందుకు వచ్చేవారు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ,ఎన్టీఆర్ జిల్లా పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఖాతా 62067742138 నెంబర్ ఐఎఫ్ఎస్సీ కోడ్ ఎస్ బిఐఎన్ 0020899 ద్వారా నేరుగా తమ విరాళాలు అందించవచ్చునని ఆమె తెలిపారు.నగరానికి చెందిన విశ్రాంత ప్రిన్సిపాల్ కాళి ప్రసాద్ ప్రతి ఏడాది సాయుధ దళాల పతాక నిధికి విరాళం యిచ్చినట్లే ఈ ఏడాది కూడా 25 వేల రూపాయలు ఇంచార్జ్ కలెక్టర్ ద్వారా అందజేసినందుకు ధన్యవాదాలు తెలిజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది, సైనిక సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, మాజీ సైనికులు మరియు వారు కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల కూల్చివేత పొలిటికల్ మాఫియానే కారణం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : భవానీపురం జోజినగర్‌లోని మధ్యతరగతి, పేద వర్గాల 42 పక్క ఇళ్లను దుర్మార్గంగా కూల్చివేసిన ఘటనకు అధికార పార్టీలోని పొలిటికల్ మాఫియనే కారణం అని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఆరోపించారు. ఆదివారం జోజినగర్‌లో కూల్చివేతకు గురైన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించడానికి న్యూడెమోక్రసీ నేతలు కె. పోలారి, పి. పద్మ, ఆర్ గంగభవాని, దాది శ్రీనివాసరావు, కె. దుర్గ, పెద్దిరాజు, రఫీ, నాగమణి తదితరులు జోజినగర్‌వెళ్లి భాధితులతో మాట్లాడి వారి నుండి విషయాలు సేకరించారు. న్యూడెమోక్రసీ నాయకులు కె పోలారి, అడ్వకేట్ గంగాభవాని మాట్లాడుతూ మొత్తం విషయాలను అర్థం చేసుకుంటే ఈ కూల్చివేతల వెనుక అధికార పార్టీ లోని రాజకీయ మాఫియా శక్తులు కారణంగా ఉన్నాయని వారు అభిప్రాయ పడ్డారు. కూల్చి వేతకు ముందు అనేక పర్యాయలు స్థానిక ఎమ్మెల్యే సుజనాచౌదరి వద్దకు భాధితులు పదులుసార్లు తిరిగినా స్పందన లేదని, న్యాయం జరగలేదని బాధితుల మాటలను బట్టి అర్ధమౌతుందని అన్నారు. పొలిటికల్ మాఫియాకు పోలీసు మాఫియా తోడై భాధితులను ఇలా రోడ్డున పడేశారని అన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి బాధితులకు న్యాయం చేయాలంటే ఎదో ఎంతో కొంత భాధితుల చేతుల్లో పెట్టి వెళ్లగొట్టే దుర్మార్గానికి పాల్పడకుండా అందరికి అక్కడే గృహాలు నిర్మించి ఇప్పించాలని డిమాండ్ చేశారు. భాధితులకు న్యాయం జరిగే వరకు వారి ఆందోళనలలో సిపిఐ ఎమ్ఎల్ న్యూడెమోక్రసీ భాగం అవుతుందని, వారికి అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

కలుషితమైన నీటితో ప్రజలు ఆందోళన

-సమస్యను తక్షణమే పరిష్కరించాలి
-అప్పురబోతు రాము

విశాలాంధ్ర-విజయవాడ: కలుషితమైన నీటితో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నగరంలోని 6వ డివిజన్‌లో వాటర్ పైప్‌లైన్లలో మురుగునీరు ప్రవహిస్తోంది. ఉదయం, సాయంత్రం అంతంతమాత్రంగా అందించే నీటిని వినిగించాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఆదివారం డివిజన్ పలు ప్రాంతాల్లో పర్యటనకు వెళ్లిన సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యుడు అప్పురుబోతు రాముకు స్థానిక ప్రజలు తమ కష్టాలను వివరించారు. కార్పొరేషన్ అధికారులు దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై సీపీఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. స్థానికంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వాటర్ పైప్ లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఈ కారణంగా ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వాటర్ పైప్ లైన్లు పూర్తి గా దెబ్బతినడంతో డ్రైనేజీలకు సంబంధించిన నీరు పైప్ లైన్లలోకి చేరుతోందని దీంతో మురుగు వస్తోందని తెలిపారు. ఈ నీరు తాగడంతో ప్రజలు పలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి పైప్ లైన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ ఇజ్జాడ లక్ష్మి, డివిజన్ సహాయ కార్యదర్సులు అలాభాని అసిరినాయుడు, కాళ్ళ శ్రీనివాసరావు, కోశాధికారి ఎన్.పాపినాయుడు, ఎ.చిట్టిఅప్పడు, గంధవరపు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఏపి ట్రేడ్ హాబ్‌ని 200 ఎకరాల్లో ఏర్పాటు కృషి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : వ్యాపారస్తుల వ్యాపారభివృద్ధికి ఏపి ట్రేడ్ హాబ్‌ని 200 ఎకరాల్లో ఏర్పాటు చేయటానికి తమ కమిటీ అమోదించిందని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఏపిఎఫ్‌సిసిఐ) అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వర్కింగ్ కమిటీ సమావేశం ఆదివారము గాంధీనగర్‌లోని ఒక హోటల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హబ్ నిర్మాణానికి రాజధానిలో గాని, ఔటర్ రింగ్ రోడ్డు పక్కన గాని స్థలం కేటాయించమని ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించడమైందన్నారు. త్వరలో పెద్ద ట్రేడ్ హబ్ ఏర్పాటుకు స్థలం కొనుగోలు చేసి ట్రేడ్ హబ్ ద్వారా మరింత వ్యాపార విస్తరణ చేయబోతున్నామన్నారు.సొంత భవనం కొనుగోలుకు సభ్యులందరూ సమ్మతించడం జరిగింది.ఏపి ఫెడరేషన్ లో కొత్తగా చేరిన సభ్యులను ఆమోదించారు.అనంతరం 2026 క్యాలెండర్‌ని అధ్యక్షులు,ఇతర సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పి.ఎస్.ఎల్.ఎన్. వరప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ వంకాయల రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌లు బొప్పాడి రామకృష్ణ,ఐ. విజయ్ కుమార్ రెడ్డి కర్నూల్, సెక్రటరీ తాళ్లూరి సత్యనారాయణ (నరసరావుపేట), మద్దుల సత్య కుమార్ (ఏలూరు,) నందేపు శ్రీనివాస్ (రాజమండ్రి) అన్ని జిల్లాల నుండి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే వర్గీకరణ సాధ్యమైంది

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ వర్గీకరణకు చట్టం చేయడంతో పాటు గత గత ఎన్నికల్లో మాదిగలకు రాజకీయంగా సీట్లు కేటాయించారని , నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు ప్రాధాన్యత కల్పించినందుకే చంద్రబాబు మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని తన నిజాయితీని చాటుకున్నందుకే ఈనెల 4న విజయవాడ జింఖానా గ్రౌండ్లో చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎద్దఎత్తున సభ నిర్వహించినట్లు వాటి వివరాలను టిడిపి జాతీయ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వివరించి కృతజ్ఞతలు తెలిపామని ఎఇ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణ రాజకీయంగా మాదిగలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలులో మాదిగలకు చేయూతనివ్వాలని సీఎంని కోరామన్నారు. సీఎంను కలిసిన వారిలో అనుముల వంశీకృష్ణ,పి.రమేష్,ఆలేటి ఏసుపాదం పూనూరు జార్జి, ఉన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర, రెడ్డిగూడెం : రెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఎంఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ, పది విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం, మార్గదర్శనం కోసం వీటిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోనూ ప్రతిభకనబర్చాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : 14వ బాల చైతన్య స్ఫూర్తి క్రీడా ఉత్సవాలు ఈ నెల 8 సోమవారం ఉదయం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మశ్రీ గెంటెల వెంకటరమణ గురువు స్ఫూర్తితో ప్రారంభమైన బాల చైతన్య స్ఫూర్తి క్రీడలు ఈసారి మరింత విస్తృతంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా,డి సి కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, పిడిఎం. శ్రీనివాసరావు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

మెగా మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర, మైలవరం : మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జయమ్మ కంటి ఆస్పటల్ సహకారంతో వెల్వడం భాస్కర్ నగర్ కాలనీలో ఉచిత మెడికల్ క్యాంప్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు చలవాది మల్లికార్జున రావు, కాటంనేని వెంకటేశ్వర రావు కొప్పు సత్యనారాయణ, మోస్ట్ అధ్యక్షులు చనుమోలు వర ప్రసాద్ ప్రసాద్, శ్రీపద్మ మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ, కార్య దర్శి జూలకంటి ప్రసాద్, కోశాధికారి అమీర్ హంజా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చలవాది మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆ నిధులు ఏమయ్యాయి సారూ?

మోసపోయామంటున్న గిరిజన యువత

గిరిజన తండాలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాల

విశాలాంధ్ర, విస్సన్నపేట : సర్వశిక్షా అభయాన్ ద్వారా గిరిజన యువతకు ఇవ్వాల్సిన గౌరవభత్యం ఏళ్లు గడుస్తున్నా, నేటికీ అందక సంబంధిత నిధులు ఏమయ్యాయో తెలియక అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తమకు చెల్లించాల్సిన నగదు కోసం ఏ అధికారి వద్దకు వెళ్లినా, అందుకు సంబంధించిన కనీస సమాచారం సైతం అందని దుస్థితి తెలుస్తోందని వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే... గిరిజన ప్రాంతాల్లోని చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టే దిశగా సర్వ శిక్షా అభయాన్ అధికారులు 2023 సంవత్సరంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన తండాలు, గిరిజన గూడెంలు ఉన్న ప్రాంతాల్లోని పాఠశాలల్లో వాలంటీర్లుగా కొందరు యువతను తీసుకుని, వీరి ద్వారా స్థానికంగా వినియోగంలో ఉండే గిరిజన భాష, తెలుగు భాషల సంయుక్త విధానంలో మూడు మాసాల పాటు బోధన చేయించాలని నిర్ణయించారు. ఈ దిశగా స్థానికంగా గిరిజన ప్రాంతాల్లో ఉండే గిరిజన సామాజికవర్గంలో విద్యావంతులైన యువతను వాలంటీర్లుగా నియమిస్తే, ఉత్తమ ఫలితం దక్కుతుందనేది అధికారుల ఆలోచన. ఈ దిశగా 2023లో జిల్లాలో గిరిజన తండాల్లో ఉన్న పాఠశాలల్లో వాలంటీర్లుగా ఉండే గిరిజన విద్యావంతులైన యువతను సర్వశిక్షా అభయాన్ అధికారులు నియామకాలు చేశారు. ఇలా ఎంపికైన యువతకు నెలకు రూ.5వేలు చొప్పున చెల్లించనున్నామని పేర్కొంటూ, వారి బ్యాంకు ఖాతా వివరాలు కూడా దరఖాస్తులతోపాటు స్వీకరించారు. ఇలా నియమితమైన యువత అదే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తమ గ్రామాల్లోని బడిలో తమ సామాజికవర్గానికి చెందిన చిన్నారులకు తాము వినియోగించే గిరిజన భాషతో తెలుగు, ఇంగ్లీషు భాషను కలిపి బోధన ప్రారంభించారు. మూడు మాసాలపాటు ఈ బోధన సాగి, ఏప్రియల్ 19వ తేదీన ముగిసింది. ఇంత వరకు కార్యక్రమం బాగానే ఉన్నా, ఈ బోధన చేసిన వాలంటీర్లకు మాత్రం నాటి నుంచి నేటి వరకు ఒక్క పైసా కూడా గౌరవభత్యం చెల్లించలేదు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నా, కనీస సమాధానం కూడా దొరకని పరిస్థితి ఎదురవుతోందని విద్యావంతులైన యువత వాపోతున్నారు. కొన్ని మండలాల్లో మాత్రం ఒత్తిడి చేసిన యువతకు అధికారులు వారికి చెల్లించాల్సిన మొత్తం చెల్లించినట్లు తెలుస్తోందని, ఇలా కొన్ని మండలాల్లో మాత్రమే చెల్లింపులు జరగటంపై అనుమానాలు ఉన్నాయని సదరు నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎస్. ఇలక్కియ

విశాలాంధ్ర -విజయవాడ: ఈ నెల 8వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారని ఇంచార్జి కలెక్టర్ ఎస్. ఇలక్కియ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవచ్చని అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చున్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర, విస్సన్నపేట : మండలంలోని కలగర పంచాయతీ శివారు లక్ష్మీపురం, ఏలూరు జిల్లా చాట్రాయి మండలం సూరంపాలెం పంచాయతీ శివారు కరుణాపురం గ్రామాల మధ్య శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన డా.బిఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆవిష్కరించారు. స్థానిక జైభీమ్ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, బ్రాహ్మణ సంఘటన సమితి అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆర్గానిక్ కార్పొరేషన్ చైర్మన్ శావల దేవదత్, గ్రామ ప్రముఖులు వల్లభనేని గిరిబాబు, తిరువూరు ఏఎంసీ డైరక్టర్ పల్లిపాం రాంబాబు, విగ్రహకమిటీ సభ్యులు బుర్రి శ్రీకర్‌బాబు, దార్ల సురేష్, కందుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర, విస్సన్నపేట : రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేడ్కర్ వర్థంతిని పురస్కరించుకుని విస్సన్నపేట మండలంలో పలుచోట్ల ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లోని విగ్రహం వద్ద దళిత బహుజన ఐక్యవేదిక, అధికార కూటమి, ప్రతిపక్ష వైసీపీ నేతలు వేరువేరుగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో దళిత వేదిక తరపున అధ్యక్ష, కార్యదర్శులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కొండా రాజ్‌కుమార్, సభ్యులు పల్లిపాం లక్ష్మయ్య, గొర్రె లాజరస్, సిరసాని ప్రకాష్, ఎన్.సూరిరాజు, వెంకటస్వామి, పిల్లి రాజేష్, ముంగా జయరాజు, మల్లయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు. టీడీపీ తరపున మండలపార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, తిరువూరు ఏఎంసీ డైరక్టర్ పల్లిపాం రాంబాబు, వైసీపీ తరపున జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచి సాధుపాటి నాగమల్లేశ్వరి, పలువురు ఆపార్టీ నేతలు పాల్గొన్నారు. రెవిన్యూ, మండలపరిషత్తు అధికారులు వారి కార్యాలయాల్లో నివాళులర్పించారు. ఎమ్మీవో శంకర్రావు కొండపర్వ గ్రామంలోని పాఠశాలలో నివాళులర్పించారు.

భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లపై సమీక్ష

పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఈఓ ఆదేశం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై జరగనున్న భవానీ దీక్ష విరమణ ఉత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈ.ఓ) వి.కె. శీనా నాయక్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ట్రస్ట్ బోర్డు సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పెనుమత్స రాఘవరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-2 రాంబాబు, డి.ఈ.లు రవీంద్ర, శ్రీ అశోక్ ఇతర ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పనుల పరిశీలన: ఈ.ఓ. భవానీ దీక్షల పనులు, క్యూ లైన్లు, స్నాన ఘట్టాలు, ప్రసాదం తయారీ కేంద్రాలు, అన్నదానం ఏర్పాట్లు, హెూమ గుండాలు, ఇరుముడి సమర్పణ పాయింట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులన్నీ నిర్ణీత సమయం కంటే ముందే, అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనులలో ఏమాత్రం అలసత్వం వహించినా లేదా నాణ్యత విషయంలో రాజీపడినా సంబంధిత ఉద్యోగులు, కాంట్రాక్టర్లపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఈ.ఓ. స్పష్టం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, పారదర్శకంగా, విజయవంతంగా ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భవానీ భక్తులు దేవస్థానం వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం యాప్ సందర్శించవచ్చన్నారు.

మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యునిగా సుభాని

విశాలాంధ్ర-మైలవరం : కొండపల్లి మున్సిపాలిటీ కో- ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన తెలుగుదేశం మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ సుభాని కు మైలవరం టిడిపి మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ హాజరయ్యారు. శాలువా, పూలమాలలతో మహబూబ్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైలవరం టిడిపి మైనారిటీ టౌన్ పార్టీ అధ్యక్షుడు కరీం దాదా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో మైనార్టీ వర్గాలకు ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. మైనార్టీలకు ప్రాధాన్యమిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చారుగొండ ప్రసాద్, బాజీ, సుభాని, దాదర్, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన స్పెషల్ క్యాంపు

విశాలాంధ్ర, మైలవరం : లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన మొరుసుమల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వారం రోజుల పాటు నిర్వహించిన స్పెషల్ క్యాంపు ను ఆదివారం తో ముగిసింది.చివరి రోజు కార్యక్రమంలో భాగంగా మొరుసుమల్లి గ్రామంలో ఆంధ్రా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు , ఆంధ్రా హాస్పిటల్ చీఫ్ డాక్టర్ డా.అచ్యుత బాబు మొర్సుమల్లి గ్రామ పెద్దలు ముఖ్య అతిథులు గా వ్యవహరించారు. ఈ మెడికల్ క్యాంపు లో డా.పల్లవి, దుహితా మల్టీ స్పెషాలిటీ డెంటల్ సెంటర్ , డా.నాగేశ్వర రావు , మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ , ఈ.సి.జి , కిడ్నీ స్క్రీనింగ్ , వి.రామ రాజు , వి కిరణ్ హెర్బాప్ , హియరింగ్ సొల్యూషన్ ఆడియోలజీ కి సంబంధించిన టెస్ట్‌లను ఉచితంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పా రావు మాట్లాడుతూ మొర్సుమల్లి గ్రామం,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వారం రోజులు తమ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ వివిధ కార్యక్రమాలు నిర్వహించారని ,ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటానికి తమ కళాశాల యాజమాన్యం ఎప్పుడు ముందుటారని తెలిపారు.ఆంధ్రా హాస్పిటల్ చీఫ్ డాక్టర్ డా.అచ్యుతబాబు మాట్లాడుతూ ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఆరోగ్యపరంగా ఏదైనా సమస్య తలెత్తినపుడే కాకుండా, ముందుగానే ఆరోగ్యానికి సంబంధించిన తరచుగా అందర్నీ వేధిస్తున్న బి.పి, సుగర్, కిడ్నీ, హార్ట్ సమస్యలకు సంబంధించి పరీక్షలను చేయించుకొని జాగ్రత్తలను తీసుకోవాలని తెలిపారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ .ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ మొరుసుమల్లి గ్రామంను దత్తత తీసుకున్నందుకు చాల సంతోషంగా ఉన్నదని ,వారం రోజులు తమకు సహాయ సహకారాలు అందించిన ఆ ఊరి గ్రామ పెద్దలు చల్లా సుబ్బారావు , ఉషా , మోతా వెంకట సుబ్బయ్య కు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్ కి అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియచేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

జన విజ్ఞాన వేదిక నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రత్న కమల్‌బాబు, వెలగా శ్రీనివాస్

విశాలాంధ్ర -విజయవాడ: జన విజ్ఞాన వేదిక విజయవాడ నగర మహాసభలో నగర గౌరవ అధ్యక్షుడిగా డా ఏ పూర్ణానంద్, ఏ మోహన్‌రెడ్డి, అధ్యక్షులుగా ఎం రత్న కమల్ బాబు, ప్రధాన కార్యదర్శిగా వెలగా శ్రీనివాస్, కోశాధికారిగా బోయి రవి ఎన్నికయ్యారు. ఆదివారం ఎం బి విజ్ఞాన కేంద్రం లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా తవ్వా సురేష్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు విజ్ఞాన రాష్ట్ర స్థాయిలో 4 లక్షల 50 వేల మంది విద్యార్థులకు చెకుముకి సంబరాలు పాఠశాల విద్యార్థులకు నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కాకినాడలో 3 రోజులపాటు జరుగుతాయని చెప్పారు. జెవివి రాష్ట్ర కోశాధికారి జి మురళీధర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. నగర ఉపాధ్యక్షులుగా కే ఎస్. భాను ప్రసాద్, కే. ఎస్ కోటేశ్వర రావు, పి ఆర్కే రెడ్డి, బి. సురేష్ కుమార్, డి. సృజన్ కుమార్, కార్యదర్శులుగా సి హెచ్ సుబ్బారావు, బి శోభన్ కుమార్, నాగేశ్వర రావు, సమత కన్వీనర్ గా జి దుర్గ, యూత్ కన్వీనర్ గా డా ప్రేమ్ చంద్ లతో పాటు 8 మంది కమిటీ సభ్యులుగా నూతన కార్యవర్గం ఎన్నికైంది.

ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర. గంపలగూడెం : గంపలగూడెం మండలం ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం నాడు తోటమాలలో నిర్వహించారు .సీనియర్ ఎలక్ట్రీషియన్ ఉమామహేశ్వర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన మండల శాఖ అధ్యక్షులుగా గోసు.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు గా వైకుంఠ చారి, కార్యదర్శి గా ఎం. కుటుంబరావు ,సహాయ కార్యదర్శి గా షేక్. రహంతుల్లా, మరియు 16 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఉమామహేశ్వర రావు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మొత్తం 100 మంది మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు పాల్గొన్నారు.

కూనపరాజుపర్వలో నేత్ర వైద్యశిబిరం

విశాలాంధ్ర, రెడ్డిగూడెం : మండలంలోని కూనపరాజుపర్వ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. అభ్యుదయ యువశక్తి సంఘం, కూనపరాజుపర్వ కూటమి పార్టీల ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో విజయవాడ చైతన్య నేత్ర వైద్యశాలకు చెందిన వైద్యురాలు డా.పల్లిపాం లక్ష్మీకుమారి రోగులకు సేవలందించారు. సుమారు వందమంది రోగులను పరిశీలించి, మందులు అందజేయగా, వీరిలో 22మందికి శస్త్రచికిత్సలు అవసరంగా గుర్తించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అభ్యుదయ యువశక్తి సంఘం అధ్యక్షుడు చింతిరాల వెంకటేశ్వరరావు, నమ్మిక శివనాగులు, గ్రామ మాజీ ఉపసర్పంచి పొన్నగంటి కృష్ణప్రసాద్, కూటమి పార్టీల నేతలు బండారి కొండ, మడిమల నాగమల్లేశ్వరరావు, పొన్నగంటి సతీష్, గుత్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పూర్వ విద్యార్థుల వన సమారాధన

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడి డీబీఎన్ గార్డెన్‌లో ఆదివారం మంగళగిరి సీకే హైస్కూల్‌లో 1982-83 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఐదవ వన సమారాధన కార్యక్రమం జరిగింది. వివిధ ప్రాంతాల్లో వివిధ వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగాలలో స్థిరపడిన 42 సంవత్సరాల క్రితం నాటి బాల్యమిత్రులు ఒకచోటకు చేరి, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ, ఆనందోత్సవాలతో గడిపారు. ఈ సందర్భంగా వీజే విద్యాసంస్థల డైరెక్టర్, పూర్వ విద్యార్థి ప్రగడ రాజశేఖర్ మాట్లాడారు. నాటి మధురస్మృతులు, జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మళ్లీ జీవితంలో నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్ళటానికి పూర్వ విద్యార్థుల కలయిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అందరూ రకరకాల వృత్తులు, ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నారని, ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉపయోగపడటానికి ఇది ఒక వేదికగా ఉందన్నారు. భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు, విద్య నేర్చుకున్న విద్యాలయం అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని సమావేశం నిర్ణయించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోవాడ దుర్గారావు, జగన్నాథం పార్థసారథి, కె.చంద్రశేఖర్, కమతం శ్రీను, మునగపాటి సీతయ్య, గద్దె రత్నాకర్, మంద్రు శ్రీనివాసరావు, యేమినేని సాంబశివరావు, సింహాద్రి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రెండు వేల మందికి అన్నదానం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తి టీడీపీ ప్రాతూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 2 వేల మందికి అన్నదానం నిర్వహించారు. హోసన్నా మినిస్ట్రీస్ వారు సువార్త సభ నిర్వహించారు. సుమారు 2 వేల మంది ప్రజలు తాడేపల్లి మండలం నుంచి రావడం ఇదే మొదటిసారి. వారందరికీ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహించారు. ప్రాతూరు టీడీపీ యువత దగ్గరుండి అన్నదానం వడ్డించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్ రమేష్ ప్రజలకు సందేశం అందించారు. మానవాళి పాపము నిమిత్తం యేసు పుట్టాడని ఆయన చేసిన బోధనలను అనుసరించాలని ప్రేమ, కరుణ, దయ, ఇతరుల పట్ల చూపించాలని ఆయన బోధించారని అన్నారు. అనంతరం గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కుటుంబం గురించి దగ్గరుండి ప్రార్థన చేయించారు. ఈ కార్యక్రమంలో కొంగంటి ప్రసాద్, మొవ్వ నారాయణ, ప్రాతూరు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలను చేపడుతోంది. దీనిలో భాగంగా గుంటూరు ఈస్ట్ సబ్-డివిజన్ పరిధిలోని లాలాపేట, ఓల్డ్ గుంటూరు, కొత్తపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సుమారు 150 మంది రౌడీ షీటర్లకు ఆదివారం ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారిలో చట్టబద్ధ జీవన విధానాన్ని అలవర్చేందుకు అవగాహన కల్పించేందుకు పోలీస్ పరేడ్ గ్రౌండ్, వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, జిల్లా పోలీస్ కార్యాలయం, బ్యాంక్ సెంటర్, పోలీస్ పరేడ్ గ్రౌండ్ మార్గంలో ప్రత్యేక మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం వలన ఎదురయ్యే చట్టపరమైన శిక్షలు, వ్యక్తిగత భవిష్యత్తుపై వచ్చే ప్రతికూల ప్రభావాలు, కుటుంబాలపై ఏర్పడే మానసిక-ఆర్థిక భారం గురించి వివరించారు. శాంతిభద్రతలను కాపాడడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, సమాజాభివృద్ధికి ప్రతి పౌరుడు చట్టబద్ధతను అనుసరించడం అవసరమని సూచించారు. రౌడీ షీటర్లు జీవితాల్లో మార్పుకు అవకాశాన్ని ఉపయోగించుకుని, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని అన్నారు. లాలాపేట సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ నేరచరిత్ర చివరికి వ్యక్తిని నాశనానికి నెడుతుందన్నారు. గౌరవం పొందాలంటే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఓల్డ్ గుంటూరు సీఐ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ రౌడీ షీటర్లపై నిత్య పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రవర్తనలో మార్పులు తీసుకురావడంపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఓల్డ్ గుంటూరు ఎస్సై రెహమాన్ రౌడీ షీటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ కొత్తపేట ఎస్సైలు రమేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన కళాకారుల మహానాట్య నీరాజనం

విశాలాంధ్ర-తెనాలి : తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు ఆదివారం ఉదయం నిర్వహించిన మహానాట్య నీరాజనం హైలైట్‌గా నిలిచింది. బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల సాహితీ సాంస్కృతిక మహోత్సవాలు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో కొనసాగుతున్నాయి. తెనాలికి చెందిన 500 మంది కూచిపూడి నృత్య కళాకారిణులతో జరిగిన ప్రదర్శన ప్రేక్షకులను అబ్బురపరిచింది. నృత్య గురువులు నిర్మలా రమేష్, వెంకట లక్ష్మి, యామిని, వసంత దుర్గ, రంగనాయకి, బాల త్రిపుర సుందరిలు పాల్గొని తమ శిష్య బృందంతో నాట్య ప్రదర్శనలు చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. తెలుగు ఆచార్యులు నారిశెట్టి వెంకటకృష్ణారావు, మొవ్వా సత్యనారాయణ, బొల్లిముంత కృష్ణ, చింతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తన్నీరు శివశంకర్ వి.వెంకట్, భీమేశ్వరప్రసాద్‌లు పర్యవేక్షించారు.

'పికిల్ బాల్ క్రీడ'కు ప్రజాధరణ: శివ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేడు ప్రాచుర్యంలో ఉన్న క్రీడల్లో ప్రజాధరణ కలిగిన క్రీడ పికిల్ బాల్ క్రీడ అని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, జిల్లా పికిల్ బాల్ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎం.శివ కుమార్ అన్నారు. రోటరీ క్లబ్ గుంటూరు ఆదర్శ ఆధ్వర్యంలో స్థానిక జేకేసీ కళాశాల రోడ్‌లోని వివివి.హెల్త్ హబ్‌లో గుంటూరు ఓపెన్ పికిల్ బాల్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పికల్ బాల్ ఆట ఆడటం వలన శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ పోటీల్లో 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆదర్శ్ అధ్యక్షురాలు ఎం.అనురాధ అధ్యక్షత వహించి మాట్లాడారు. తమ రోటరీ క్లబ్ ఆదర్శ ద్వారా ప్రప్రదంగా గుంటూరులో పికిల్ బాల్ పోటీలు నిర్వహించామన్నారు. రోటరీ క్లబ్ఆదర్శ్ వారు ఎలాంటి కార్యక్రమాలు చేయడం ఆనందాయకంగా ఉందని తెలిపారు. వివివి హెల్త్ హబ్ చైర్మన్, జిల్లా పీకిల్ బాల్ సంఘం చైర్మన్ టి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ గుంటూరులో పికిల్ బాల్ క్రీడ బాగా అభివృద్ధి చెందిందని, యువత దీని పట్ల బాగా ఆకర్షితులౌతున్నారని చెప్పారు. త్వరలో పికిల్ బాల్ లీగ్ కూడా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వాణి కుమారి, కోశాధికారి జయశ్రీ అశోక, ప్రముఖ న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబు, జిల్లా పికిల్ బాల్ సంఘం కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్, కార్యదర్శి అరుణ్ కుమార్, ఆనంద్ కుమార్, భరత్, మన్సూర్ వలి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి లాభం చేకూర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



విశాలాంధ్ర-మంగళగిరి : మార్కెట్ కమిటీలను ప్రజా సేవా దృక్పథంతో నడపాలని, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయేందుకు సంయుక్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అసోసియేషన్ నాయకులు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం మంగళగిరి బైపాస్ రోడ్డులోని ఆర్‌ఆర్‌ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అసోసియేషన్ల ఆత్మీయ సమ్మేళనం ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అగ్రి కార్పొరేషన్ వైస్ చైర్మన్, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వలనతో సమావేశానికి శ్రీకారం చుట్టి, రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా నియమితులైన మార్కెట్ యార్డ్ చైర్మన్ల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ల నియామకాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడుకు అభినందనలు తెలియజేశామని అన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే దిశగా ఈ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు వివరించారు. వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు లాభం చేకూర్చే దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పంచసూత్రం' పథకం విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని పేర్కొన్నారు. నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకు ప్రభుత్వ యంత్రాంగం ప్రతి ఇంటికి చేరుకుని రైతులకు లాభసాటి వ్యవసాయం, రైతన్న మీకోసం పథకాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. వ్యవసాయాభివృద్ధి కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను రైతులు అమలు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. రానున్న రోజుల్లో సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తూ, తక్కువ రసాయన వినియోగంతోనూ దిగుబడులు పెంచుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండా ప్రవీణ్ కుమార్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, భీమవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ కె.రసి రాజు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ, నర్సీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట రమణ, గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి తదితర చైర్మన్‌లు పాల్గొన్నారు.

పోలీసులు సస్పెన్షన్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అక్రమ రేషన్ వ్యాపారస్తులకు సహకరిస్తున్న పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ వ్యవస్థ నిబద్ధతకు, గౌరవానికి, ప్రతిష్ఠకు భంగం కలిగించే పోలీసులను ఎవరైనా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. సంబంధితులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు ఎం.నాగార్జున, వై.మహేష్‌లు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ రేషన్ రవాణా కార్యకలాపాలు నిర్వహిస్తున్న అక్రమార్కులకు సహకరిస్తూ, వారిపై పోలీస్ వారి నిఘా సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తూ పోలీస్ శాఖ ఉద్యోగస్తులుగా వారు కలిగి ఉండవలసిన నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణను విస్మరించారన్నారు. తద్వారా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళిలోని నియమం 3ను ఉల్లంఘించినందున, వారిని సస్పెండ్ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనలో ఇంకా ఎవరైనా బాధ్యులు ఉంటే, లోతైన దర్యాప్తు జరిపి వారిపై కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

అరవింద స్కూల్‌ను సందర్శించిన రాష్ట్ర గ్రంథాలయ కార్యదర్శి

విశాలాంధ్ర-తాడేపల్లి : సర్వోత్తమ గ్రంథాలయ సెక్రటరీ రావి శారద ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద సీబీఎస్‌సీ స్కూల్‌ను సందర్శించారు. గ్రంథాలయ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో అరవింద హైస్కూల్ ప్రిన్సిపల్ ఇంద్రాణి, లైబ్రేరియన్ రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వడ్డేశ్వరంకు చెందిన మాదివాడ శారదను ఆదివారం టీడీపీ నాయకులు పరామర్శించారు. ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు రూ.15 వేలు వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి అందజేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, షేక్ మస్తాన్ బి, షేక్ కుమార్, నెమలికంటి చిన్ని, శివకుమార్ పాల్గొన్నారు.

దేవాలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతిలోని ప్రధాన గ్రామమైన తుళ్లూరులో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, వీరభద్రస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ భారీ నిధులను కేటాయించింది. శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.2 కోట్ల అంచనాలు, ప్రణాళికలను దేవాదాయ శాఖ ఆమోదించింది. ఇందులో భాగంగా సీజీఫ్ నుంచి రూ.1,33,33,000 గ్రాంట్ మంజూరైంది. మిగిలిన రూ.66,67,000లను గ్రామస్తులు మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్‌గా సమకూర్చాల్సి ఉంటుంది. అలాగే వీరభద్రస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి రూ.1.80 కోట్ల అంచనాలను ఆమోదించి, అందులో రూ.1.20కోట్లు గ్రాంట్‌గా విడుదల చేసింది. మిగిలిన రూ.60 లక్షలు గ్రామ ప్రజల నుంచి మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్‌గా వసూలు చేయనుంది.

రాజధాని ప్రాంతంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు గ్రామస్తులు, పెద్దలు, భక్తులు, ఆలయ అధికారుల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, గుంటూరు ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పునర్నిర్మాణ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, భక్తులు పూర్తి సహకారం అందించాలని ఆలయ ఈఓ కోరారు. సహకారం అందించదలిచిన భక్తులు ఆలయ ఈఓ లేదా అర్చకులను సంప్రదించాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకాకాని : మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల ఆర్‌ఎస్‌కే కేంద్రాన్ని ఆదివారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సందర్శించారు. రైతుల వద్ద నుంచి ధాన్యం శాంపిల్స్ ఏ విధంగా తీసుకుంటున్నారు, బిల్లుల చెల్లింపు, నాణ్యత ప్రమాణాలు గురించి రైతులకు ఏ విధంగా తెలియపరుస్తున్నారన్న విషయాలపై శాసనసభ్యులు ఆర్‌ఎస్‌కే సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. ఎండబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తూ రైతులతో మాట్లాడారు. రైతులు ఎవరు కూడా తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని, తేమ శాతాన్ని పరిశీలించుకొని ప్రభుత్వానికి అమ్ముకున్నట్లయితే ఒక్కొక్క బస్తాకి రూ.1700లు పైగా రైతులకు నగదును నేరుగా రైతు ఖాతాలోకి కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమణ కుమార్, టీడీపీ మండల అధ్యక్షులు మురళి కృష్ణ, ఉప్పలపాడు సర్పంచ్ కె.శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు బూసిబాబు, సొసైటీ ప్రెసిడెంట్ మైల సుబ్బారావు, పలు రైతులు పాల్గొన్నారు.

'ఐశ్వర్య డెంటల్ హాస్పిటల్'లో తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఐశ్వర్య డెంటల్ హాస్పిటల్ నందు అన్ని రకాల దంత సమస్యలకు అధునాతన వైద్య పరికరాలతో.. అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని హాస్పిటల్ చీఫ్ డెంటల్ సర్జన్, అండ్ ఫౌండర్ డాక్టర్ ఐశ్వర్య తెలిపారు. ఫుల్‌మౌత్ రీ-హాబ్లిటేషన్, డెంటల్ ఇంప్లాంట్స్, ఇన్విజలైన్ అలైనర్స్, స్మైల్ డిజైనింగ్, రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, టీత్ వైటెనింగ్, లేజర్ సర్జరీ, చైల్డ్ కేర్ వంటి అధునాతన దంత వైద్య సేవలు ఈ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. స్థానిక కొరిటెపాడు, సాయిబాబా రోడ్, ఎంజీ హౌస్ ఎదురుగా గల ఐశ్వర్య డెంటల్ క్లీనిక్ అండ్ ఇంప్లాంట్ సెంటర్

ప్రథమ వార్షికోత్సవ వేడుకలు హాస్పిటల్ నందు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐశ్వర్య డెంటల్ క్లీనిక్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ప్రారంభించిన అనతి కాలంలోనే నగర ప్రజల మన్ననలు పొందడం ఆనందదాయకమ న్నారు. గుంటూరు నగరంతో పాటు పరిసర ప్రాంతాలలో విరివిగా ఉచిత వైద్య శిభి రాలు నిర్వహించి వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అందమైన చిరునవ్వు కోసం ఎంతో కృషి చేసిన తమపై సమ్మకం ఉంచి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఖచ్చితమైన, మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, మొదటి వార్షికోత్సవం సందర్భంగా డిశంబర్ 8, 9, 10 తేదీలలో ఓ.పి సేవలు ఉచితమని పేర్కొన్నారు. ఈ సదావకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ వేడుకల్లో డాక్టర్ ఐశ్వర్య

ఉచిత విద్య, వైద్యం అత్యంత అవసరం: అంబటి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజలకు నేడు ఉచిత విద్య, వైద్యం అత్యంత అవసరమని మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక పాతగుంటూరు యాదవ హైస్కూల్ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఏలికా సీతారావమ్మ సంక్షేమ సేవా సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ ఏలికా శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో..అమృత హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీమంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, నగర వైసీపీ అధ్యక్షురాలు నూరి ఫాతిమా, తాడికొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డైమండ్‌బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ నిమ్మకాల రాజ నారాయణలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమృత హాస్పిటల్ వైద్యులు బీపీ, షుగర్, ఈసీజీ, గుండెకు ఎకో పరీక్ష, బీఎండీ, న్యూరోపతి పరీక్ష, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్/ఎక్సరే, లంగ్‌కి సంబందించిన పీఎఫ్‌టీ టెస్టులు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేశారు. లేళ్ల అప్పిరెడ్డి, నూరి ఫాతిమా ఏలికా సీతారామమ్మ సంక్షేమ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేసిన సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ ఏలికా శ్రీకాంత్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్.గులాం రసూల్, పలువురు వైసీపీ నాయకులు కమిటీ సభ్యులు జమ్ముల దుర్గ ప్రసాద్, సోమవరపు మిధున గణేష్, మొగిలి ప్రసాద్, భూపతి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాలను గెలుచుకున్న పెమ్మసాని: హరి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మాతృభూమికి తన వంతు సేవ చేయాలని ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన అతి తక్కువ సమయంలోనే కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రజల హృదయాలను గెలుచుకున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఆదర్శవంతమైన పాలనాస్ఫూర్తితో సమర్థవంతమైన నాయకుడిగా పెమ్మసాని చంద్రశేఖర్ వినుతికెక్కారని కొనియాడారు. రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యుల పనితీరుపై ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సర్వేయర్ ప్రవీణ్ ప్రఫుల్ల ఆధ్వర్యంలో రైజ్ సంస్థ జరిపిన సర్వేలో పెమ్మసాని చంద్రశేఖర్ ఉత్తమ ఎంపీగా మొదటి స్థానాన్ని పొందిన సందర్భంగా ఆదివారం శ్రీనివాసరావుతోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ సర్వేకు ప్రమాణికంగా తీసుకున్న నియోజకవర్గం పర్యటనలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, అభివృద్ధి, డిజిటల్, సోషల్ మీడియా స్పందన, పార్లమెంట్‌లో చర్చలు ఇలా ప్రతీ అంశంలో పెమ్మసాని చంద్రశేఖర్ మెరుగైన పనితీరుని కనపరిచారని పేర్కొన్నారు. ఎంతటి ఉన్నతస్థాయిలో ఉన్నా ఇసుమంతైనా గర్వం లేకుండా సామాన్యులతో కలిసిపోతూ లక్షలాది మంది ప్రజల మనసుకు దగ్గరగా ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు పార్లమెంట్‌కు రావటం ప్రజల అదృష్టమని అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన క్షణం నుంచి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెమ్మసాని నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. గతంలో ఏ పార్లమెంట్ సభ్యుడు చేయని విధంగా పరిపాలనలో ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మారుతీ కిషోర్, శ్రావణ కుమారి, రామిశెట్టి ధరణి, సరోజినీ, మోహబుబ్ బాషా, బండారు రవీంద్ర, ఉదయ్, యర్రభాష, రాజశేఖర్, అప్పిశెట్టి రంగ, సుభాని, గౌస్, బాలకృష్ణ, పవన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సైడ్ ఎఫెక్ట్ లేని వైద్యం 'ఆయుర్వేదం': డాక్టర్ కొండా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉచిత వైద్య శిబిరాలలో భాగంగా గోరంట్ల ఇన్నర్ రింగ్ రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆ హాస్పిటల్ అధినేత, ఆయుర్వేద అండ్ కేరళ పంచకర్మ వైద్య నిపుణులు డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా నాడీ పరీక్ష, బీపీ పరీక్ష చేసి కీళ్ళ నొప్పులు, డిస్క్ సమస్యలు, సయాటికా, పక్షవాతం, మోకాళ్ళ అరుగుదల, ఆస్తమా, ఎలర్జీలు, అధిక బరువు, చర్మ సంబంధమైన వ్యాధులు, సోరియాసిస్, ఫైల్స్, వెన్నుపూస సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేసి సుమారు 100 మందికి లక్ష విలువ గల మందులు ఉచితంగా అందజేశారు. భాష్యం స్కూల్ డీన్ హరిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయుర్వేద గొప్పతనం, దాని వలన కలిగే ఉపయోగాలు తెలియజేశారు. డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు మాట్లాడుతూ సైడ్ ఎఫెక్ట్ లేని వైద్యం ఆయుర్వేదం అన్నారు. హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ మోనిక, డాక్టర్ భవానీ, డాక్టర్ లోకేష్, మేనేజర్ మల్లేశ్వరి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

జీవనశైలిలో మార్పుల వల్లే జీర్ణవ్యవస్థకు అడ్డంకులు

గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగూర్ బాషా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి ఆధునిక జీవనశైలిలో వస్తున్న మార్పుల వల్లనే జీర్ణ వ్యవస్థకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, గుంటూరు మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ నాగూర్ బాషా అన్నారు. ఆదివారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'లివర్, జీర్ణకోశ వ్యాధుల'పై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య విషయంలో జీర్ణ వ్యవస్థ చాలా ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. అలాంటి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జీర్ణ కోశంలో ఏదైనా ఇబ్బందులు తలెత్తితే ప్రస్తుత ఆధునిక కాలంలో అధునాతన ఔషధాలు. చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఎండోస్కోపీ పరీక్ష ద్వారా పొట్టలో అల్సర్, ఇన్ఫెక్షన్స్, గ్యాస్, క్యాన్సర్ సమస్యలను గుర్తించి సరైన సమయంలో వైద్యం తీసుకున్నట్లయితే సమస్య పెద్దది కాకుండా చేయవచ్చన్నారు. సాధారణంగా తేపులు, కడుపుబ్బరం, అపాన వాయువులు ఎక్కువగా రావడం, ఛాతిలో నొప్పి వంటి లక్షణాలు కనిపించినపుడు గ్యాస్ ట్రబుల్ లక్షణాలుగా గుర్తించి వెంటనే గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ను సంప్రదించాలని కోరారు. ఎడమ వైపు ఛాతిలో నొప్పి, చేయి జాలు, మెడ, దవడల జాలు లాంటి లక్షణాలు కనబడితే వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు. తినే ఆహారం వల్ల కూడా మలబద్ధక సమస్య తలెత్తుతుందని, సరిపడా నీరు తాగుతూ.. ఆహారంలో పీచు పదర్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. పొట్టలో ఎటువంటి ఇబ్బందులునైనా పసి కట్టే విధంగా 'ఎండోస్కోపీ, అల్ట్రాసోనిగ్రఫీ'అనే పరీక్ష అందుబాటులోకి వచ్చిందన్నారు. లివర్‌లో కొవ్వు ఎక్కువగా చేరడం వలన ఫ్యాటీ లివర్ సమస్య తలెత్తుతుందని, లివర్ దెబ్బ తింటే దెబ్బతిన్న భాగం వరకు తీసివేయవచ్చని, మరలా పునరుత్పత్తి అయ్యే లక్షణం లివర్‌కు ఉంటుందని తెలిపారు. సభ్యులు లేవనెత్తిన సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ సభకు టీవీ సాయి రాం కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించగా.. రాడికల్ హ్యూమనిస్ట్ నాయకుడు కె.చంద్రశేఖరరావు, విశ్రాంత ప్రిన్సిపల్ ముప్పాళ్ళ ప్రసాదరావులు పాల్గొన్నారు.

మహిళా బాలల గ్రంథాలయానికి కంప్యూటర్లు వితరణ

విశాలాంధ్ర-తెనాలి : కొత్తపేట లోని మహిళా బాలల గ్రంథాలయానికి బెంగళూరుకు చెందిన డెల్ కంపెనీ సహకారంతో "శిక్షణ ఫౌండేషన్" వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రెండు కంప్యూటర్లు ఒక టివి స్మార్ట్‌ఫోన్ వైఫై కనెక్షన్లను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధి బుచ్చిబాబు మాట్లాడుతూ ఈ కంప్యూటర్ల వల్ల కేజీ నుంచి పీజీ విద్యార్థుల వరకు డ్వాక్రా మహిళలకు రైతులకు ఉన్నత విద్యావంతులకు విదేశీయానం చేయాలనుకుంటున్న వారి కోసం ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కడియాల సుజాత, ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పసుపులేటి చిరంజీవి, సామాజిక కార్యకర్త తన్నీరు శివశంకర్ తదితరులు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివరించడం జరిగింది.

మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణమే 'సంకల్పం': వక్తలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని, అటువంటి యువ శక్తిని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా దాయాది దేశాలు ఈ మాదక ద్రవ్య మహమ్మారిని ఉసిగొల్పుతున్నాయని ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ అన్నారు. 'ఫిట్ ఇండియా' కార్యక్రమ స్ఫూర్తితో మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణమే 'సంకల్పం'గా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి 'డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో (ఈగల్)' అనే సైకిల్ ర్యాలీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. గుంటూరు నగర వీధుల్లో ఒక ప్రవాహంలా సాగిన ఈ సైకిల్ ర్యాలీ ప్రజలందరికీ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి ఒక మేల్కొల్పులా సాగింది. పెద్దఎత్తున విద్యార్థులు, ప్రజలు, సైక్లిస్టులు, పోలీసులు సుమారు 500 మంది ఈ ర్యాలీలో పాల్గొనగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఐజీ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఫిట్‌గా ఉండాలంటే సైకిల్ తొక్కాలని పిలుపునిచ్చారన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారీయా మాట్లాడుతూ మంచి శారీరక దారుఢ్యం వలన మనసు ప్రశాంతంగా ఉండి డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మరణానికి తీసుకెళ్తాయని, మీ జీవితాలను చిత్తు చేస్తాయని చెప్పారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కి గాని, డయల్ 112 నంబర్‌కి గాని, పోలీసుల దృష్టికి గానీ తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలు జయప్రదం చేయండి

మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర-నరసరావుపేట : ఈ నెల 10న సీపీఐ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్ కోరారు. కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గం కౌన్సిల్ సమావేశం సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి ఎస్కే హుస్సేన్, కాసా రాంబాబు హాజరయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపైన చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ నెల 10వ తేదీన పత్తి రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని బ్రాహ్మణపల్లి వద్ద మెడికల్ కాలేజీ ప్రభుత్వ ఆధీనంలోనూ నిర్మించాలని వైద్యం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జరిగే ధర్నాలు విద్యార్థి, యువజన, పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ శత వార్షికోత్సవాలు ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్కే చిన్న సైదా, నాయకులు వైదన వెంకట్, బ్రహ్మయ్య, డేవిడ్, నాగేశ్వర రావు, కోయి శీను, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-దాచేపల్లి : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గురజాల డీఎస్పీ జగదీష్ రౌడీషీటర్లను హెచ్చరించారు. దాచేపల్లి మండలంలో రౌడీషీటర్లకు ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శాంతియుతంగా జీవించాలని, ఎవరైన అందుకు విఘాతం కలిగిస్తే ఊరుకునేదిలేదన్నారు. ఈ సమావేశంలో స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

10 నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

ఆతిథ్యం ఇవ్వనున్న జీఆర్‌సీఆర్‌కే శ్రీచైతన్య పాఠశాల

విశాలాంధ్ర-పెదకూరపాడు : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా మాణిక్యాలను రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి ప్రోత్సహించి వారికి ఆర్థికంగా ఊతమిచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న పెదకూరపాడు జీఆర్‌సీఆర్‌కే శ్రీచైతన్య పాఠశాల మరోమారు రాష్ట్ర స్థాయి పోటీలకు సంసిద్ధమయ్యింది. రాష్ట్ర శాప్ ఛైర్‌పర్సన్ రవినాయుడు పర్యవేక్షణలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారంతో ఈ నెల 10వ తేదీ నుంచి 12 వరకు నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడు జీఆర్‌సీఆర్‌కే శ్రీచైతన్య పాఠశాలలో రాష్ట్ర స్థాయి అండర్-20 క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గుత్తా కవిత, రాము ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పురుషుల విభాగంలో మండడి శివరామ కాళిబాబు మెమోరియల్ వారి సహకారంతో డై నైట్ పోటీలు నిర్వహిస్తున్నామని అండర్-20 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో రాయపూడి పాపయ్య-వెంకటసుబ్బమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు పురుష, మహిళల విభాగంలో నిర్వహిస్తున్నామన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ పురుష విభాగంలో తూములూరి ఆదినారాయణ మెమోరియల్ ఆధ్వర్యంలో పోటీలు ఉంటాయన్నారు. క్రీడల్లో పాల్గొని సత్తాచాటిన జట్లకు నగదు బహుమతులతోపాటూ షీల్డ్ అందిస్తున్నామన్నారు. క్రీడల్లో ప్రత్యేక ప్రదర్శన చేసిన వారికి వ్యక్తిగత బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్ స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని క్రీడాపోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుంటారన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు జీఆర్‌సీఆర్‌కే శ్రీచైతన్య పాఠశాల తరపున ప్రత్యేక వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. జట్ల నమోదుకు, క్రీడలపై ఆశక్తి ఉన్నవారు 81799 28966, 98663 83078, 96668 43901 సంప్రదించాలన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

పట్టణంలో షూటింగ్ సందడి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : విజయ్ బంకా ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'బోరన్ రీ-బోరన్' చిత్రంలోని క్లాస్ రూమ్ సన్నివేశాలను సత్తెనపల్లి పట్టణంలోని విద్యా కేంద్రం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆదివారం చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఫిలిం డైరెక్టర్ బంకా విజయ్ మాట్లా డుతూ పిడుగురాళ్లకు చెందిన వంగూరి జాన్ ఉపా ధ్యాయునిగా చేసిన నటన విద్యార్థులను కడుపుబ్బ నవ్వించి హాస్యాన్ని పండించిందని అన్నారు. జూనియర్ రాజశేఖర్‌గా పేరుందిన అబ్బూరు గ్రామానికి చెందిన మల్లవరపు రమేష్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించారని తెలిపారు. సత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల నటులు జొన్నలగడ్డ రత్నరాజు ఈ చిత్రంలో అభ్యుదయ న్యాయవాది పాత్రలో నటించారని అన్నా రు. వర్తమాన సినీనటులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెన పల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్లెం లక్ష్మి చెన్నకేశవరావు 100 ఇటుక బట్టీల ఓనర్‌గా అహంకారంతో కూడిన పాత్రలో నటించి మెప్పించారని వివరించారు. ఇటీవల నకరికల్లు మండలం గుల్లపల్లి ఇటుక బట్టీల ప్రాంతంలో కొన్ని అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించామని పిడుగురాళ్ళకు చెందిన సినీనటులు రామకోటయ్య ఎంతో శ్రమకోర్చి పోటీపడి నటించారన్నారు. తాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తన డైరెక్షన్‌లో ఎక్కడ రాజీ పడకుండా నిర్మాతగా, దర్శకుడిగా, కదా రచయితగా మ్యూజిక్ డైరెక్టర్‌గా, గ్రాఫిక్స్, ఎడిటర్‌గా, సాంగు, డైలాగు రచయితగా, డీఓపీగా అన్ని తానై నిర్మిస్తున్న 'బోరన్ - రీ బోరన్' అనే డెమో ఫిలిం తనకు మంచి పేరు తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర కానుకగా జనవరి 2026లో ప్రదర్శించేం దుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. పల్నాడు ప్రాంతంలోని కళాకారులను ఎంపిక చేసుకోవడం జరిగిందని తాను ఎంపిక చేసుకున్న నటులు ఎవరికి వారు పోటీపడి నటించారని అన్నారు. జనవరిలో ఈ ఫిలిం ప్రేక్షకుల ముందుకు రానుందని, ఆలోచింప చేసే చిత్రంగా నిలుస్తుందని, ప్రేక్షక దేవుళ్ళు ఆదరిం చాలని కోరారు. క్లాస్ రూమ్ సన్నివేశాలను చిత్రీ కరించుకునేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహిం చిన విద్యా కేంద్రం ఇంగ్లీష్ మీడం స్కూల్ డైరెక్టర్ దివ్య కోలు వెంకటేశ్వరరావు, హెడ్మాస్టర్ నారాయణ, ఉపాధ్యాయినులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కజొన్న పంట పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-ఈపూరు : మండలంలోని కొచ్చెర్ల గ్రామంలో మొక్కజొన్న పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి రామినేని రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలోని మొక్కలు ఎరుపు-పసుపు రంగుల్లోకి మారి వాడిపోతున్నట్లు గుర్తించారు. సమస్యపై కారణాలు అన్వేషించిన అధికారులు, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గడ్డి అధికంగా పెరగడంతో రైతులు పంట వేసే ముందు దుక్కిలో గ్రామాక్సీలిన్ జిటసు గడ్డి మందులను పిచికారీ చేసిన విషయం తెలిపారు. ఈ మందులను చల్లిన అనంతరం కనీసం 40 రోజుల పాటు విత్తనాలు నాటకూడదని సూచనలు ఉన్నప్పటికీ, కొచ్చెర్ల గ్రామ రైతులు 15 రోజులలోనే విత్తనాలు నాటడం వల్ల మొక్కలు మందు ప్రభావానికి గురై ఎరుపు-పసుపు రంగులుగా మారి వాడిపోతున్నాయని అధికారులు వెల్లడించారు. పరిష్కారంగా, పంట పొలంలో నీరు పెట్టి 2 శాతం యూరియా ద్రావణం(400 గ్రాములు ప్రతి ట్యాంకుకు) ఒక్క ఎకరానికి 10 ట్యాంకులు ఒక వారం వ్యవధిలో, తరువాతి వారం 13-0-45 ఎరువు అమినో ఆమ్లాల ద్రావణాలను పిచికారీ చేస్తే మొక్కలు 20 రోజుల్లో తిరిగి సజీవంగా మారుతాయని రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు తోటపూల చిన్న కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ

విశాలాంధ్ర-దాచేపల్లి : పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో మాలధారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రచార సమితి జాతీయ అధ్యక్షుడు తోకా కృష్ణస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు అన్నం సైదులు తెలిపారు. ఆదివారం వారిద్దరూ విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 15 నుంచి 21 వరకు మండల దీక్ష, వచ్చే ఏడాది జనవరి 5 నుంచి 10 వరకు అర్ధ మండల దీక్ష, 16 నుంచి 20 వరకు 11 రోజుల దీక్ష, ఫిబ్రవరి 1న పెద్ద తిరునాళ్ళ మహోత్సవం, అఖండ జ్యోతి స్థాపన, హోమగుండ ప్రజ్వలన, తిరుముడి పూజా కార్యక్రమం, అన్న సమారాధన, వార్షిక కల్యాణ మహోత్సవం, 2న జల బిందెలు, 3న ఉదయ పొంగలి అంక సేవ, 4న దీవెన బండారు, 5న మహా పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. అనంతరం స్థానిక వీర్ల అంకమ్మ తల్లి ఆలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కొత్త రామారావు, జంగిలి అప్పారావు, సాధినేని కోటేశ్వరరావు, దేవరశెట్టి రోజా నాగేశ్వరరావు, గంజినబోయిన గోపయ్య, యలమల వెంకటేశ్వర్లు, గంటా అమర్నాద్, బొమ్మిరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సస్పెన్షన్ సరికాదు

విశాలాంధ్ర-నరసరావుపేట : వైద్య ఆరోగ్యశాఖలోని ఒకేసారి 12 మంది ఉద్యోగుల సస్పెన్షన్ తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి అన్నారు. ఈ నెల మూడో తేదీన పల్నాడు జిల్లా గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో సందర్శించగా ఆరోగ్య కేంద్రం తాళం వేసి ఉండటాన్ని గమనించి వారు వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్‌కు సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం సరైన చర్య కాదని ఏపీజీఈఏ పల్నాడు జిల్లా సెక్రటరీ చుక్కా వెంకటేశ్వర్లు అన్నారు. కానీ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉదయం తొమ్మిది గంటల నుంచి 4 గంటల వరకు 9 మంది ఉద్యోగులు విధులకు హాజరుకావడం, ముగ్గురు సెలవు తీసుకున్న తర్వాత కూడా అందరిని కలిపి ఒకేసారి 12 మందిని సస్పెండ్ చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ కుంచాల శ్రీనివాసరావు అన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన ఉద్యోగులపై చర్యలకు వివరణ కోరకుండా ఒకేసారి సస్పెండ్ చేయడం బాధాకరంగా ఉందని సంఘ ప్రతినిధులు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ షేక్ బాజీ, నరసరావుపేట తాలూకా యూనిట్ అధ్యక్షురాలు ఎం.ఫ్లోరెన్స్, ఎస్.చలమారెడ్డి, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ : ఈ నెల 4వ తేదీ చిలకలూరిపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదివారం పరామర్శించారు. ములకలూరు, శివాపురం, తాళ్లూరు, పిడుగురాళ్ల గ్రామాలకు చెందిన విద్యార్థులు యశ్వంత్ సాయి, వాసు, శ్రీకాంత్ రెడ్డి, రామిరెడ్డి, మహేష్ కుటుంబాలను ఆయన పరామర్శించి విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే ప్రమాద సంఘటనను విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్డుపై వెళ్తూ ఉన్న కంటైనర్‌ను ఒక కారు స్పీడ్‌గా వచ్చి స్లో చేయటం జరిగిందని, ఈ క్రమంలో వెనుక నుంచి వస్తున్న విద్యార్థుల కారు కంటైనర్‌ను ఢీ కొట్టి ప్రమాదం జరిగిందని, రోడ్డుపై వెళు తున్న కంటైనర్‌ను ఆపింది ఒక ప్రభుత్వ కారు అని, ఆ కారు ఎవరిదో విచారణ జరపాలన్నారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోయి ఆయా గ్రామాల్లో విషాదం చోటుచేసుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరితో పాటు వైసీపీ నేతలు, పగడాల వెంకటరామిరెడ్డి, అమ్మిరెడ్డి అంజిరెడ్డి, దండు చెన్నయ్య, శివ, బేతం గాబ్రియేలు తదితరులు పాల్గొన్నారు.

నేడు లగడపాడులో ప్రజల వద్దకు పాలన

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో ఈ నెల 8వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వంద రోజుల ప్రజల వద్ద పాలనకు స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు వేటుకూరి బ్రహ్మయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు అవుతున్నాయా లేవని తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బ్రహ్మయ్య తెలిపారు. మండలంలోని కూటమి నేతలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా గేరా మోహనరావు ఎంపికపై హర్షం

విశాలాంధ్ర-నకరికల్లు : ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా నకరికల్లు మండల పరిధిలోని చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గేరా మోహనరావును ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన ఎస్టీయూ పల్నాడు జిల్లా 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎస్టీయూ నకరికల్లు మండల అధ్యక్షులు సీహెచ్‌వీ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గేరా మోహనరావు 1998 నుంచి గత 27 సంవత్సరాలుగా ఎస్టీయూ సంఘంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక బాధ్యతలు నిర్వహించారని, గతంలో గుంటూరు జిల్లా అధ్యక్షులుగా పనిచేశారని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. గేరా మోహనరావు రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎంపిక చేయడం పట్ల నకరికల్లు మండల ఎస్టీయూ నాయకులు సుబ్బారావు, పరమేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేజర్ల ఉపాధ్యాయులు పి.ప్రసాద్, వై.సుబ్బారావు, షేక్ గౌస్, బి.వెంకటరెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మాచర్ల వారి కోర్టులో
O.S. No. 191 / 2022

బిట్వీన్ :
దేశం కోటేశ్వరమ్మ .....వాది.
వర్సెస్,
చిరిరాల వేణుగోపాలరావు ...ప్రతివాది.

To,
చిరిరాల వేణుగోపాలరావు, తండ్రి. కృష్ణమూర్తి, హిందూ, వయస్సు:57సం॥లు, వ్యాపారం, R/o. కన్యకా పరమేశ్వరి గుడి ప్రక్కన లైను, డోర్ నెం: 4-96/B, మాచర్ల, పల్నాడు జిల్లా.

పైన తెలిపిన దావాను వాది మీపై ప్రామిసరీ నోటు ఆధారం చేసుకొని దావా దాఖలుచేయగా, శ్రీ కోర్టు వారు మీకు సమన్లు నిమిత్తము ఆర్డర్ వేయుగా, మీకు ఎన్ని పర్యాయములు బత్తా చెల్లించి ననూ మీరు సమన్లు తీసుకొనియుండలేదు. కావున మీకు ది.19/12/2025న వాయిదా అయిఉన్నది. కావున ది.19/12/2025న ఉ॥గం॥10:30ని॥లకు స్వయముగా కానీ, వకీలు ద్వారా కానీ, పై కోర్టు వారి ఎదుట హాజరై, మీకు ఏమైనా ఆక్షేపణలు యున్నయెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానం జరుగును.
వాయిదా ది.19/12/2025.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

చిలమకూరి నాగిరెడ్డి, అందుగుల బాలజోజి
వాది తరపు న్యాయవాదులు
సెల్: 944112956,9866499323. మాచర్ల-522426.

కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆరుద్రోత్సవం

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రతిష్టాత్మక క్షేత్రం కోటప్పకొండలో శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఘనంగా జరుగుతున్న ఆరుద్రోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శిఖరంపై జ్యోతి దర్శనం వీక్షించి, తెల్లవారు జామున స్వామివారికి జరిగిన మహా అభిషేక కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులు విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ప్రదర్శనలు ఎమ్మెల్యే ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరవింద బాబు మాట్లాడుతూ ఆరుద్రోత్సవం అంటే కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, ఇది మానవ జీవితంలో ఆధ్యాత్మిక జాగృతికి, శివతత్త్వ బోధకు ప్రతీక. మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున శివుడు నటరాజ స్వరూపుడిగా ఆనంద తాండవం చేసిన పవిత్ర దినం ఇది. ఈ రోజున స్వామివారికి అభిషేకం చేస్తే వెయ్యి కార్తీక మాసాలు అభిషేకం చేసినంత ఫలితం కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి క్షేత్రం త్రేతాయుగం నుంచి ప్రసిద్ధి చెందిన మహా పుణ్యక్షేత్రం. ఇక్కడి శిఖరంపై ఆరుద్ర నక్షత్రం రోజున కనిపించే జ్యోతి దర్శనం అపూర్వమైన దైవానుగ్రహాన్ని సూచిస్తుంది. లక్షలాది భక్తులు ఈ జ్యోతిని దర్శించుకుని ధన్యులవుతారు. ఈ రోజున స్వామివారికి చేసే అభిషేకం, రుద్ర పారాయణం మన జీవితంలోని అన్ని దోషాలను పరిహరించి, ఆరోగ్యం, ఐశ్వర్యం, మోక్షం ప్రసాదిస్తాయి. జ్యోతి దర్శనం చేసుకుని, స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నాను. నరసరావుపేట నియోజకవర్గ ప్రజల తరపున స్వామివారిని ప్రార్థిస్తున్నాను అందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, మన ప్రాంతంలో సమృద్ధి, శాంతి నెలకొనాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వినుకొండలో దౌర్జన్య పాలన : బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ : కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి వినుకొండలో అస్తవ్యస్త అరాచక పాలన సాగుతున్నదని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదివారం విలేకరుల సమావేశంలో ఆవేశ భరితంగా మాట్లాడారు. కల్తీ ఎరువులు, నకిలీ ఎరువులు, వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతున్నప్పటికీ అధినాయకులు ఇద్దరు నోరు మెదపడం లేదని, అలాగే భూ ఆక్రమణలు మితిమీరి పోయాయని, నిబంధనలకు అనుగుణంగా అన్ని పత్రాలు ఉన్నప్పటికీ రాత్రులందు భూముల్లో చొరబడి గోడలు కడుతున్నారని, ఈ అరాచకాన్ని తాము అడ్డుకుంటామని, అవసరమైతే తాను జైలుకైనా వెళ్తానని బొల్లా అన్నారు. డీఏపీ ఎరువు రూ.1800లు దాటిన చీఫ్ విప్‌గా ఉన్న ఎమ్మెల్యే జీవీ నోరు మెదపకుండా అధికారులకు, వ్యాపారస్తులకు చెప్పలేని స్థితిలో ఉన్నారన్నారు. విచ్చలవిడిగా ఆర్టీసీ కార్గో పార్సిల్స్‌లో నకిలీ పురుగుమందులు వస్తూ అధికారులు పట్టుకున్నప్పటికీ, ఎమ్మెల్యే దాని గురించి ఆరా తీయలేకపోయారని ఘాటుగా విమర్శించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గత వైసీపీ హయాంలో రైతుల మేలు కోసం మట్టి నమూనా సేకరించేందుకు మూడు కోట్లతో ల్యాబ్ ఏర్పాటు చేసినప్పటికీ, ఆ ల్యాబ్‌ను ఇప్పుడు ఖాళీగా ఉంచి అధికారులు కూర్చుంటున్నారని బ్రహ్మనాయుడు విమర్శించారు. ఇక నియోజకవర్గంలో ప్రధాన చెరువులన్నింటినీ మరో ప్రజా నేత తన హస్తగతం చేసుకొని బినామీ పేర్లతో చేపల చెరువులుగా మారుస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. వీటన్నింటికీ సమాధానం చెప్పిస్తామని బొల్లా ఆగ్రహించారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మంత్రి లోకేష్ సూచనకు స్పందించిన జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : మంత్రి నారా లోకేష్ సూచన మేరకు ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు స్పందించారు. బొల్లాపల్లి మండలం గరికపాడు గ్రామ టీడీపీ ప్రెసిడెంట్ రామారావు పార్టీ కోసం పని చేశానని, అన్ని పోగొట్టుకున్నానని, పార్టీ అంటే ప్రాణమని, ఇల్లు లేక, ఇద్దరు ఆడపిల్లల్ని చదివించుకునే ఆర్థిక స్థోమత లేక కష్టాల్లో ఉన్నానని మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఇబ్బందులను చూడాలని మంత్రి ట్విట్టర్ వేదికగా జీవీకి సూచించారు. వెంటనే స్పందించిన ఆయన టిడిపి కార్యకర్త రామారావును కలిసి వారి సమస్యలను, కష్టాలను విన్నారు. పిల్లల చదువు నిమిత్తం వ్యక్తిగతంగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ద్వారా సొంత ఇల్లు కట్టిస్తానని ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. వినుకొండ నియోజకవర్గంలో ఏ టీడీపీ కార్యకర్తకు సమస్య వచ్చిన పరిష్కరించేందుకు ముందుంటానని జీవీ భరోసా ఇచ్చారు.

పేద బ్రాహ్మణ కుటుంబాలకు సరుకుల వితరణ

విశాలాంధ్ర - వినుకొండ : బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో దాతలు రఘు, స్వాతి, చింతలపూడి భద్రయ్యల సహాయ సహకారాలతో రఘుమాస్టర్ ఇంటి వద్ద ముగ్గురు నిరుపేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసరవస్తువులు అందజేశారు. ముందుగా కుందుర్తి రవి కుమారుడు హనుమత్ శాండిల్య హటాత్ మరణాన్ని చింతిస్తూ రెండు నిముషాలు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బ్రాహ్మణ పెద్దలు బ్రాహ్మణ సేవా సమితి చేస్తున్న సేవ కార్యక్రమాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ముటుకుల శివ,బి.రవికుమార్, జి.వి.మాధవరావు, భువనగిరి సుబ్రహ్మణ్యం , సిహెచ్. భద్రయ్య, పి.నారాయణ రావు, బొడ్డచర్ల ప్రసాద్,దిట్టకవి శ్రీనివాసా చార్యులు, దేవులపల్లి విశ్వనాథ శాస్త్రి పాల్గొన్నారు.

న్యాయశాస్త్రంలో పర్వేజ్‌కు పీహెచ్‌డీ ప్రధానం

విశాలాంధ్ర-వినుకొండ: ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం న్యాయ శాస్త్రంలో వినుకొండ ప్రాంతానికి చెందిన ఎస్.కె. ఎండి అబుతా లిబ్ పర్వేజ్‌కు పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసింది. ఏఎన్‌యూ పరిశోధన పర్యవేక్షకులు డాక్టర్ ఏ.గురువయ్య పర్యవేక్షణలో ఏ క్రిటికల్ అనాలసిస్ ఆఫ్ లీగల్ ఎయిడ్ అండ్ అవేర్నెస్ ఇనిషియేటివ్స్ ఫర్ ది రూరల్ పూర్ త్రు ది ఇన్వాల్వ్మెంట్ ఆఫ్ పారా లీగల్ వాలంటీర్స్ అండ్ లా స్టూడెంట్స్ స్పెషల్ ఫోకస్ ఆన్ గుంటూర్ డిస్ట్రిక్ట్, ఆంధ్ర ప్రదేశ్" అనే అంశంపై పర్వేజ్ పరిశోధనలు పూర్తి చేశారని పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ పి.సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఏఎన్‌యూ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం పరిశోధనలు పూర్తిచేసిన పర్వేజ్‌కు పీహెచ్‌డీ డిగ్రీ అవార్డు లేఖను అందజేశారు. వినుకొండ ప్రాంతానికి చెందిన ఆయన్ను పలువురు ప్రముఖులు, స్నేహితులు అభినందించారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఆర్య వైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) వారు నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంలో ఆదివారం ప్రముఖ వైద్యులతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జనరల్ పిజీషియన్, గుండె వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, న్యూరాలజీ, ఆర్థోపెడిక్ సర్జన్, సంబంధించి ప్రముఖ వైద్యులు పాల్గొని, బీపీ, షుగర్, ఎకో తదితర పరీక్షలు నిర్వహించారు. మొత్తం వివిధ విభాగాల్లో 245 మంది వైద్య పరీక్షలు చేయించుకొని వైద్య నిపుణులు సలహాలు తీసుకొన్నారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వంకాయలపాటి సూర్యప్రకాశరావు, డాక్టర్ పి.వెంకటస్వామి, డాక్టర్ కమిలి రాజశేఖర్, డాక్టర్ రాజా చల్లపల్లి రోగులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బచ్చు వెంకటేశ్వర్లు(కొండలు), పెండ్యాల కాశీ మల్లేశ్వరరావు, కనమర్లపూడి సుబ్బారావు, నోముల వెంకట రమణ, నారాయణ వెంకట శ్రీనివాసరావు, చిలకల శ్రీనివాసరావు, తోమండ్రు సత్యనారాయణ, వనమా శివనాగేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైద్య బృందాన్ని సత్కరించారు.

మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



విశాలాంధ్ర-దుర్గి : రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా దుర్గిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దుర్గి పరిసర గ్రామాల నుంచి కంటి సమస్యలు గల రోగులు పెద్దఎత్తున హాజరయ్యారు. డాక్టర్ జోష్ణ, చరిత, వారి వైద్య బృందం పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని కంటి శుక్ల ఆపరేషన్ల కోసం కాకానిలో గల శంకర కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వీరికి ఎటువంటి ఖర్చు లేకుండా ఆపరేషన్ నిర్వహించి, తిరిగి వారి స్వగ్రామాలకు చేర్చే బాధ్యతను తీసుకోవడం జరిగింది. మారుమూల గ్రామాలలో ఇటువంటి వైద్య పరీక్షలు నిర్వహించి, ఎనలేని సేవలు అందిస్తున్న శంకర కంటి ఆసుపత్రి వారిని రోటరీ ప్రెసిడెంట్ తుమ్మల సత్యప్రసాద్, సెక్రెటరీ కోటేశ్వరరావు, ట్రెజరర్ యనమదల వెంకట్రామయ్య అభినందించారు. ఆపరేషన్ జరగకముందు, జరిగిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలను జిల్లా 3150 డిస్ట్రిక్ట్ డిసీజెస్ అండ్ ప్రివెన్షన్ చైర్మన్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, డాక్టర్ దశరథ్ చౌహాన్ వివరించారు. పటాన్ నాగూర్ వలి కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీ కోటి సంతకాలకు మహా స్పందన

విశాలాంధ్ర-వినుకొండ : ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వినుకొండలో విజయవంతం అయిందని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మహా స్పందన వచ్చి 60 వేల సంతకాల సేకరణ విజయవంతంగా జరిగిందన్నారు. వైసీపీ హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటయ్యాయని, అయితే కూటమి ప్రభుత్వం నిధులు లేవని, సాగుతో ఆ కాలేజీలు పూర్తి చేయకుండా ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేం దుకు పూనుకుందన్నారు. వెయ్యి కోట్లు ఖర్చు చేస్తే మిగతా కాలేజీలు కూడా పూర్తవుతాయని, అవి అలాగే పెట్టి అక్కడ యోగ, ఇక్కడ మరో కార్యక్రమం అంటూ కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ నెల 16వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల పత్రాలు రాష్ట్ర గవర్నర్‌కు ఇవ్వనున్నారని బొల్లా తెలిపారు.

నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో ఏపీ హైకోర్టు న్యాయవాది డాక్టర్ షేక్ అన్వర్ కు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్): ఆల్ ఇండియా నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 కటా విభాగంలో బ్లూ బెల్ట్ క్యాటగిరి లో విజయవాడ విద్యాధరపురం ప్రాంతానికి చెందిన ఏపీ హైకోర్టు న్యాయవాది డాక్టర్ షేక్ అన్వర్ మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించారు. వరల్డ్ కరాటే ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిట్రోరియో కాయ్ ఇంటర్నేషనల్ కరాటే డో అకాడమీ ఇండియా వారు నిర్వహించిన 23 నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 శనివారం గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో జరగగా డాక్టర్ షేక్ అన్వర్ ఇందులో పాల్గొని తన అద్భుతమైన కటా ప్రదర్శన చేసి బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా షేక్ అన్వర్ ను టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ మరియు ఆర్గనైజర్ హన్సి కే. సురేష్ , బ్లాక్ బెల్ట్ సైన్స్ దాన్ ఇండియా మరియు రెన్షి జే .హరినాథ్ జెకె గోజురయో కరాటే అకాడమీ మరియు సెన్సాయ్ జక్కుల దినేష్ మరియు సెన్సాయ్ మధు మరియు సెన్సాయ్ మహేష్ చేతుల మీదుగా సత్కరించి అన్వర్ కు బంగారు పతకం , మెమెంటో లను అందజేశారు. ఈ సందర్భంగా షేక్ అన్వర్ మాట్లాడుతూ గత 19 సంవత్సరాల నుంచి తాను కరాటే నేర్చుకుంటున్నానని, కరాటే సెల్ఫ్ డిఫెన్స్ గా మాత్రమే పరిగణించాలని, జీవితంలో ఎదగడానికి దృఢమైన నిర్ణయాలు తీసుకోవడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కరాటే ఒలంపిక్స్ లోకి రావడం కూడా చాలా అదృష్టవంతమైన విషయమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్వర్ ను పలువురు ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులకు స్బెర్ బ్యాంక్ మార్గం

విశాలాంధ్ర -విజయవాడ: రష్యా అతిపెద్ద బ్యాంక్ స్బెర్‌బ్యాంక్, జేఎస్సీ ఫస్ట్ అసెట్ మేనేజ్మెంట్ కలిసి ఫస్ట్-ఇండియా అనే కొత్త మ్యూచువల్ ఫండ్‌ను ఆవిష్కరించాయి. ఈ ఫండ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) ప్రధాన సూచిక నిఫ్టీ 50 ఇండెక్స్ (ఎన్ఎస్ఈఐ) పనితీరును అనుసరించే పెట్టుబడి అవకాశాలను అందిస్తుంది. ఈ ప్రారంభాన్ని హెర్మన్ గ్రెఫ్, స్బెర్‌బ్యాంక్ సిఇఒ, ఎగ్జిక్యూటివ్ బోర్డు ఛైర్మన్, తన భారత పర్యటన సందర్భంగా ఎన్ఎస్ఈలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు అత్యంతగా అనుసరించే ఈక్విటీ సూచికలలో నిఫ్టీ 50 ఒకటి. భారత ఆర్థికవ్యవస్థలోని 15 కీలక రంగాలను ప్రతినిధ్యం చేస్తూ, ఎన్ఎస్ఈలో జాబితా చేయబడిన 50 లార్జ్-క్యాప్, అధిక లిక్విడిటీ గల కంపెనీలు ఈ సూచికలో ఉంటాయి. భారతదేశంలోనే నిఫ్టీ 50ని అనుసరించే 45కిపైగా పాసివ్ ఫండ్లు ఉండగా, అంతర్జాతీయంగా మరొక 22 పాసివ్ ఫండ్లు ఈ సూచికను ట్రాక్ చేస్తాయి. 1996లో ప్రారంభమైన నిఫ్టీ 50, వచ్చే 2026 ఏప్రిల్ 22న తన 30వ వార్షికోత్సవాన్ని జరుపుకోబోతోంది. ఎన్ఎస్ఈ ఎండీ, సీఈవో ఆశిష్ కుమార్ చౌహాన్ మాట్లాడుతూ, నిఫ్టీ 50కు అనుసంధానించిన పెట్టుబడి పరిష్కారాలను ప్రారంభిస్తున్న స్బెర్‌బ్యాంక్‌కు, మద్దతు అందిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇవి రష్యన్ పెట్టుబడిదారులకు భారత ఈక్విటీ వృద్ధికి సరళమైన, నమ్మదగిన ప్రాప్తిని అందిస్తూ, రెండు దేశాల మధ్య మూలధన ప్రవాహాలను బలోపేతం చేస్తాయి.

అకర్షిస్తున్న క్రిస్మస్ స్టార్

విశాలాంధ్ర-గుడివాడ : క్రిస్మస్‌ను పురస్కరించికున్ని అనేక చోట్ల క్రిస్మస్ స్టార్స్‌ను ఏర్పాటు చేయడం అనవాయితీగా జరుతుంది. స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మిల్ (ఆర్‌సియం) చర్చి విచారణ గురువు, సహాయ గురువులు ఫాదర్లు గుజ్జుల మైఖేల్, ప్రతప్‌ల అధ్వర్యంలో చర్చి యూత్ ఏర్పాటు చేసిన స్టార్ పలువురిని ఆకర్షిస్తుంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ యేసుక్రీస్తును తెలుసుకొని, ఆయన మార్గంలో పయనించి శాంతి సమాధానాలు పొందాలని కోరారు. క్రిస్మస్ స్టార్‌ను ఏర్పాటు చేసినందుకు పలువురు ఫాదర్లును అభినందించారు.

కేసీపీ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర,ఉయ్యూరు : దీర్ఘకాలం పాటు కలసిపనిచేసి ఉద్యోగ విరమణ అనంతరం ఎక్కడెక్కడో స్థిరపడి అంద రూ కలసి గతస్మృతులు గుర్తుచేసుకుని, సత్కరించి గౌరవించడం అభినందనీయమ ని ప్రముఖ సీనియర్ వైద్యుడు శివరామకృష్ణయ్య అన్నారు. కేసీపీ చక్కెర కర్మాగారంలో వ్యవసాయ విభాగంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పలువురు ఆదివారం కల సుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి శివరామకృష్ణయ్య మ్ఖ్యుఅతిథిగా పాల్గొని 75 సంవత్సరాలు వయసు నిండిన ప్రబాకర్రావు, ఆంథోని, సు బ్రమణ్యేశ్వరరావు, శ్రీరామకృష్ణ, వెంకటేశ్వరరావు, ప్రతాప్రావు, సత్యనారాయణ లను ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మేరుగ సత్యనారాయణ, వీర కోటే శ్వరరావు, వెంకటేశ్వరరావు, రాంబాబురెడ్డి, కోడె సాంబశివరావు, సూర్యనారాయణ, కృ ష్ణమోహనరావు తదితర సభ్యులు సేవలందించారు.

కొలిక్కి రానున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రభుత్వం విధించిన గడువైన డిసెంబర్ 15 లోపు తీసుకోవాలని వెల్లడి లేకుంటే..

200 రూపాయల రుసుము చెల్లించి తీసుకోవలసి ఉంటుందని స్పష్టం

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా రేషన్ సరుకులు అందించడానికి స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. పేదలకు చౌకదుకాణాల ద్వారా సరుకులు అందిస్తోంది. ఈ క్రమంలో అక్రమాలకు కళ్లెం వేసేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందిం చి లబ్దిదారులకు ఆగస్టు నుంచే పంపిణీకి శ్రీకారం చుట్టింది. అందులో బాగంగా ఆయా గ్రాము, వార్డు సచివాలయాలకు పంపిణీ చేసింది. ప్రభుత్వం డిసెంబర్ 15వ తేదీ వరకు గడువు విధించి స్మార్ట్ రేషన్ కార్డులు పొందాలని డీఎస్ఓ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. లేదంటే కమిషనరేట్కు పంపుతామని ఈ సందర్భంగా తెలిపారు. అయితే తమ కార్డులను రద్దు చేస్తారన్న ఆందోళన అవసరం లేదని, దగ్గరలోని సచివాలయాల్లో 200 రూపాయల రుసుము చెల్లించి చిరునామాతో సహా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. తద్వారా సదరు చిరునామాకు కమిషనరేట్ నుంచి నేరుగా లబ్దిదారులకు పంపుతారని పేర్కొన్నారు.

విజయవాడ మెనోపాజ్ సొసైటీ వార్షిక సదస్సులో డాక్టర్ అనురాధ కోడూరి 'మై బాలీవుడ్ రొమాన్స్' నవల ఆవిష్కరణ

- విజయవాడ మెనోపాజ్ సొసైటీ ఆధ్వర్యంలో తొలి వార్షిక సదస్సు
- మెనోపాజ్ లో ఎదురయ్యే రుగ్మతలు, నవీన చికిత్సలపై విస్తృత చర్చ
- డాక్టర్ అనురాధ కోడూరికి పలువురు అభినందనలు

విశాలాంధ్ర - విజయవాడ (లబ్బీపేట) : మెనోపాజ్ దశలో మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, ఆధునిక చికిత్సా విధానాలు, వైద్య పరిశోధనల పురోగతి తదితర అంశాలపై వైద్యులకు అవగాహన కల్పించేందుకు విజయవాడ మెనోపాజ్ సొసైటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. నగరంలోని జీఆర్టీ గ్రాండ్ హోటల్లో ఆదివారం నిర్వహించిన ఈ సదస్సులో 'ప్రొలాప్స్ రీడిఫైన్డ్' అనే అంశంపై ప్రసంగించిన డాక్టర్ అనురాధ కోడూరి.. తన తాజా నవల 'మై బాలీవుడ్ రొమాన్స్'%అబ% ఆవిష్కరించారు. పారు అనే మహిళ ప్రధాన పాత్రగా రూపుదిద్దుకున్న ఈ నవలలో స్త్రీ జీవితానికి సంబంధించిన అనేక సున్నితమైన అంశాలను రచయిత్రి హృద్యంగా ఆవిష్కరించారు. సమర్ నన్నెందుకు ప్రేమించట్లేదు? అనే ప్రశ్నతో సతమతమయ్యే సంప్రదాయ హిందూ మహిళ పారు మానసిక సంఘర్షణ ఈ నవల. తను వేరే వ్యక్తిని ప్రేమిస్తున్నప్పటికీ, కుటుంబ గౌరవం కోసం 23 ఏళ్ల వయసులో పెద్దలు కుదిర్చిన పెళ్లి చేసుకుంటుంది. షికాగోలో విజయవంతమైన గైనకాలజిస్టుగా రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న పారు.. ఇద్దరు బిడ్డలకు తల్లిగానూ తన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తుంటుంది. 20 ఏళ్ల వైవాహిక జీవితం తర్వాత ఆమె భర్త సమర్.. వేరే మహిళతో ప్రేమలో పడి పారును వదిలేస్తాడు. భర్త చేసిన మోసంతో కుంగిపోయిన పారు జీవితంలోకి తన మాజీ ప్రియుడు హర్ష తిరిగొస్తాడు. భర్త చేసిన మోసం, సామాజిక సంఘర్షణలు, బిడ్డల సంరక్షణ, తన సుఖం తాను చూసుకోవడం.. ఇలా అనేక అంశాల మధ్య చిక్కుకున్న పారు.. చివరకు ఏ నిర్ణయం తీసుకుందనే విషయం తెలియాలంటే మై బాలీవుడ్ రొమాన్స్ నవలను చదవాల్సిందే. ప్రతిభావంతురాలైన వైద్యురాలిగా ఖ్యాతి గడించిన డాక్టర్ అనురాధ కోడూరి.. నవలా రచయిత్రిగానూ ప్రత్యేకతన చాటుకుంటున్నారు. విజయవాడ మెనోపాజ్ సొసైటీ తొలి వార్షిక సదస్సులో డాక్టర్ అనురాధ కోడూరిని పలువురు అభినందించారు. సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో, సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ హరిత పిన్నమనేని మాట్లాడుతూ.. మెనోపాజ్ పై స్త్రీలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఆధునిక వైద్య చికిత్సలు, మానసిక సంసిద్ధతతో మెనోపాజ్ సంబంధిత సమస్యలను అధిగమించొచ్చని ఆమె పేర్కొన్నారు. మెనోపాజ్ సంబంధిత చికిత్సల్లో నూతన పద్ధతులు, హార్మోన్ థెరపీ మార్గదర్శకాలు, రిస్క్ ఫ్యాక్టర్లు, వ్యక్తిగత చికిత్సా విధానంపై తాజా అధ్యయనాలను వైద్యులకు పరిచయం చేయడం ఈ సదస్సు ముఖ్య లక్ష్యమని తెలిపారు. మెనోపాజ్ పై ఇంకా శాస్త్రీయ అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. సొసైటీ సెక్రటరీ డాక్టర్ మైనేని పూజిత మాట్లాడుతూ.. మెనోపాజ్ సమయంలో వచ్చే సైకాలజికల్ లక్షణాలు, డిప్రెషన్, ఆంగ్జైటీ, మూడ్ స్వింగ్స్ వంటి సమస్యలను గుర్తించే విధానం, ఆధునిక మేనేజ్‌మెంట్‌పై వైద్యులు మరింత దృష్టి పెట్టాలని సూచించారు. ఈ అంశంపై స్పెషలైజ్డ్ కౌన్సెలింగ్ ప్రోటోకాల్స్ కూడా వివరించారు. విజయవాడ మెనోపాజ్ సొసైటీ ట్రెజరర్ డాక్టర్ భీమవరపు నవీన మాట్లాడుతూ.. మెనోపాజ్ తర్వాత మహిళల్లో పెరుగుతున్న ఆస్టియోపొరోసిస్, హృదయ సంబంధిత వ్యాధులు, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యలను ముందుగానే గుర్తించి, నిరోధక చర్యలు తీసుకోవడం కోసం తాజా గైడ్‌లైన్స్‌ను ఈ కాన్ఫరెన్స్‌లో చర్చిస్తున్నట్టు చెప్పారు. లైఫ్ స్టైల్ మేనేజ్‌మెంట్, క్లినికల్ మానిటరింగ్‌లో వైద్యులకు ఆధునిక సమాచారం అందించడం ముఖ్యమని తెలిపారు. సదస్సులో భాగంగా నిర్వహించిన పలు శాస్త్రీయ సెషన్లలో వివిధ అంశాలపై పలువురు వైద్య నిపుణులు ప్రసంగించారు. 'మెనోపాజ్ కేర్ - బ్రిడ్జింగ్ ఎవిడెన్స్ అండ్ కేర్' అనే థీమ్ తో నిర్వహించిన ఈ వైద్య సదస్సులో మెనోపాజ్ దశలో స్త్రీలకు ఎదురయ్యే శారీరక, మానసిక రుగ్మతలు, అందుబాటులోకి వచ్చిన ఆధునిక చికిత్సా విధానాల గురించి కూలకుషంగా చర్చించారు. ఈ సదస్సుకు లబ్బీపేటలోని ప్రశాంత్ అడ్వాన్స్డ్ యురాలజీ, గైనకాలజీ అండ్ రోబోటిక్ సర్జరీ హాస్పిటల్ నందు సెక్రటేరియట్ ఏర్పాటు చేశారు. విజయవాడ అబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీ సౌజన్యంతో నిర్వహించిన ఈ సదస్సుకు డాక్టర్ ఆర్ఎస్ రమాదేవి, డాక్టర్ వి. పద్మజ, డాక్టర్ పి. సుశీల పాట్రన్సుగా వ్యవహరించారు. వీఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.బి. గాయత్రి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ జె. ప్రత్యూష, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎం. పార్వతీదేవి, డాక్టర్ పి. అరుణకుమారి, డాక్టర్ ఎ. మధుబిందు, డాక్టర్ ఎస్. ఉషారాణి, డాక్టర్ వి. ప్రశాంతి, డాక్టర్ వి.కె. జ్యోతిర్మయి, డాక్టర్ సి. ప్రసన్న, డాక్టర్ జి. నిఖిత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర నలుమూలల జాతీయస్థాయి పోటీలకు సీఎం చంద్రబాబు కృషి

-ఏసీఏ తరుపున స్టేడియాలు అభివృద్ధి చేసేందుకు శాప్ తో కలిసి ప్రణాళిక

- యోనెక్స్ -సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లోగో, పోస్టర్ ఆవిష్కరణ : ఎంపీ కేశినేని శివనాథ్

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : రాష్ట్రాన్ని క్రీడాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు లక్ష్యమని..అందుకోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఏసీఏ తరుపున తమకు ఖాళీగా వున్న స్టేడియాల్లో ఇతర క్రీడలకు సంబంధించి ఇన్ డోర్ , అవుట్ డోర్ గేమ్స్ నిర్వహించే విధంగా స్టేడియాలు శాప్ తో కలిసి సిద్ధం చేస్తామని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి 28 వరకు యోనెక్స్ సన్ రైజ్ 87వ సీనియర్ జాతీయస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ జరుగనుందన్నారు. 22, 23 అంతర రాష్ట్రాల టీమ్ ఛాంపియన్ షిప్, 24 నుండి 28 వరకు సింగిల్స్, డబల్స్, మిక్సిడ్ డబల్స్ విభాగాల్లో పోటీలు జరుగనున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆదివారం విజయవాడ పాలీ క్లినిక్ రోడ్ లోని ఇంద్రప్రస్థా హోటల్ లో టోర్నమెంట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ ఏ.రవినాయుడు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి, శాప్ మాజీ చైర్మన్ డా.పి.అంకమ్మ చౌదరి పాల్గొని లోగో ఆవిష్కరించారు.అనంతరం ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నలుమూలల జాతీయస్థాయి పోటీలు నిర్వహించాలనేదే సీఎం చంద్రబాబు కోరిక అని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర బ్యాడ్మింటన్ క్రీడాకారులు దేశంలోని ఇతర రాష్ట్ర బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఆదర్శమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ క్రీడలకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ తో పాటు అన్ని క్రీడలకు సహకారాన్ని అందిస్తామన్నారు. రాష్ట్రంలో నేషనల్ గేమ్స్ నిర్వహించటానికి కావాల్సిన అన్ని క్రీడా మౌలిక సౌకర్యాలు సిద్ధం చేస్తామన్నారు. ఏసీఏ తరుపున మంగళగిరి క్రికెట్ స్టేడియం తో పాటు, ఇంకొన్ని స్టేడియాల్లో అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా బాడీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.విజయవాడలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర రాజధానిలో క్రీడా వర్సిటీ, స్టేడియం ఏర్పాటు కానుందని తెలిపారు. అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో శాప్ చాలా చురుగ్గా పనిచేస్తోందని ప్రశంసించారు. క్రీడాకారులకు అందుబాటలోకి ఎక్కువ స్టేడియాలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.. 2029 లో నేషనల్ గేమ్స్ రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి అనుగుణంగా శాప్ చైర్మన్ రవినాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. ఇందిరా గాంధీ స్టేడియం ఆదునీకరణ పనులకు ప్లాన్ సిద్ధం అయిందని..త్వరలోనే సీఎం చంద్రబాబు కలిసి ప్లాన్ వివరాలు తెలియజేసి, పనులు యుద్ధప్రాతిపదికన మొదలు పెడతామన్నారు. జింఖానా, విద్యాధరపురం గ్రౌండ్స్ నేషనల్ గేమ్స్ కు అనుకూలంగా తయారు చేస్తామన్నారు. అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని, బ్యాడ్మింటన్ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. విజయవాడలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించడం వలన యంగ్ టాలెంట్ వెలికితీయడానికి ఎంతో దోహదకరంగా ఉంటుందన్నారు.శాప్ చైర్మన్ ఏ.రవి నాయుడు మాట్లాడుతూ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ తో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ లో బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతుందని, డీఎస్సీలో క్రీడా కోటాలో 421 ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తిరుపతిలో కిదాంబి శ్రీకాంత్ కు, విశాఖపట్నంలో సింధు, అమరావతిలో గోపీచంద్ కు అకాడమీ ఏర్పాటుకు స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి, శాప్ మాజీ చైర్మన్ డా.పి.అంకమ్మ చౌదరి మాట్లాడుతూ విజయవాడలోని చెన్ను పాటి రామకోటయ్య నగర పాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో జరుగనున్నాయన్నారు. ప్రభుత్వ సహకారంతో ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష? డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ ఎమ్.ఎస్.ఎన్.ప్రసాద్ తో పాటు ఏపీ బ్యాట్మింటన్ అసోసియేషన్ , కృష? డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులతో పాటు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

దేవుడు, ఆలయాల పవిత్రతపై జగన్మోహన్ రెడ్డికి లెక్కలేదు

చిన్న చోరీ కాదు..... మహాపాపం ..... పరకామణి కేసులో నిందితుడు

రవికుమార్ కన్నీరు ....తెర వెనుక వైకాపా ఆస్తి రాజీ డ్రామా....

జగన్మోహన్ రెడ్డికి బాబాయి హత్య చిన్న విషయం అయినపుడు...

ఇక పరకామణి చోరీ కేసు పెద్ద విషయం ఎలా అవుతుంది .....

విశాలాంధ్ర-మచిలీపట్నం బ్యూరో : వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలపై దాడి ...... తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పివి. ఫణికుమార్, గొడుగుపేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వడ్లమూడి లక్ష్మి నరసింహారావు, చలరాస్తా సెంటర్ లోని వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, జగన్నాథపురం లోని జగన్నాథ స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు తంగిరాల మిధున వ్యాస్, టిడిపి నాయుడు హేమాద్రి వెంకట లీలా ప్రసాద్ లు జగన్ మోహన్ రెడ్డి పై మండిపడ్డారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ దేవుని ఆలయాల పవిత్రతపై జగన్‌రెడ్డికి లెక్కలేదని, భక్తుల మనోభావాలపై జగన్ వ్యాఖ్యలు దాడేనని, పరకామణి దొంగతనాన్ని తప్పు కాదని సమర్థించడం మరీ నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవిత్ర శ్రీవారి ఆలయంలో ప్రతి అంశం భక్తులకు సెంటిమెంట్‌తో ముడిపడి ఉంటుందని, భక్తులు ఇచ్చిన కానుకలు, ముడుపులు కొట్టేసిన దొంగలతో సటిల్మెంట్ ఏమిటని ప్రశ్నించారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకతీతంగా జగన్ వ్యాఖ్యలను తప్పు పడుతున్నారని స్పష్టం చేశారు. హుండీలో చోరీని సెటిల్ చేయడానికి జగన్ ఎవరని నిలదీశారు. కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ వ్యాఖ్యలు ఘోర పాపం కాదా? అని ప్రశ్నించారు. నేను మహాపాపం చేసానంటూ నిందితుడు రవికుమార్ సంచలన వ్యాఖ్యలు చేస్తే గన్ వారి పరివారం తిరుమల ను ఏవిధంగా దోచుకున్నారో అర్థమవుతుందన్నారు. రవికుమార్ పశ్చాత్తాపంపై భక్తులకు, ప్రజలకు తీవ్రమైన సందేహాలు తలెత్తుతున్నాయని, కేసు నడిచిన విధానం, ఆస్తుల వ్యవహారం నిందితుని వైకాపా నాయకులు బెదిరించి 160 కోట్ల విలువైన ఆస్తులను బినామీ పేరున వ్రాయించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. ఒక్క చోరీతో కోట్ల ఆస్తులు ఆర్జించిన వైకాపా నేతల హేయమైన చర్యలపై వైకాపా నేతలు నోరు విప్పడం లేదు ఎందుకని ప్రశ్నించారు. శ్రీవారి విషయంలో చేసిన అపరాదానికి శిక్ష అనుభవించాల్సిందే అన్నారు. గొడుగుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి మంత్రి కొల్లు రవీంద్ర ఆదాయం సమకూర్చితే మాజీ మంత్రి పేర్ని నాని తన రాజకీయ లబ్దికోసం మాట్లాడాడే కాని ఇప్పుడు పరకామణి కేసులో పేర్ని ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో హిందూ దేవుళ్ళ విగ్రహాలను ధ్వంసం చేసి హిందువుల మనోభావాలను ఏవిధంగా వైసీపీ పాలకులు దెబ్బతీశారో ప్రజలు గ్రహించాలన్నారు.

8న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఈ నెల 8వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటల నుండి మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజలనుండి అర్జీలను స్వీకరించ డం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలన మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం కార్యక్రమం జరుగుతుందని, అర్జీదారులు తమ ఫిర్యాదులను సమీపంలోని కార్యాలయాల్లో అందజేయవచ్చని తెలిపారు.ప్రజలెవరైనా సరే మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100కి కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడం తో పాటు అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

300 మంది వైద్య నిపుణులతో 'అలర్జీ 360'ను విజయవంతంగా నిర్వహించిన మణిపాల్ హాస్పిటల్స్

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్: అలర్జీ, ఆస్తమా ఎయిర్‌వే సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో, మణిపాల్ హాస్పిటల్ విజయవాడ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) విజయవాడ సంయుక్తంగా ఏర్పాటు చేసిన "అలర్జీ 360ఁ %-% కనెక్టింగ్ ఎక్స్‌పర్టైజ్ అక్రాస్ స్పెషాలిటీస్" సమ్మిట్‌కు అధిక స్పందన లభించింది. ఆంధ్రప్రదేశం, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన ఈ ఎన్ టి శస్త్రచికిత్స నిపుణులు, పల్మనాలజిస్టులు, పీడియాట్రిషన్స్, అలర్జిస్టులు, జనరల్ ప్రాక్టీషనర్స్‌తో సహా 300కి పైగా వైద్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.తాజ్ వివాంటాలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో, మణిపాల్ హాస్పిటల్ ఓటీ నుండి ప్రత్యక్ష శస్త్రచికిత్సలను ప్రసారం చేశారు. వీటిలో కోబ్లేషన్ అడెనోటాన్సిల్లెక్టమీ, ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ యూస్టేసియన్ ట్యూబ్ బెలూన్ డైలేషన్ వంటి శస్త్రచికిత్సలు ఉన్నాయి. వీటిని ఈ ఎన్ టి , హెడ్అండ్‌నెక్ సర్జన్ డాక్టర్ సందీప్ నిర్వహించారు. సైంటిఫిక్ సెషన్లలో అలర్జిక్ రైనైటిస్, స్కిన్ ప్రిక్ టెస్ట్, పీడియాట్రిక్ ఆస్తమా, ఏబీపీఏ, ఆస్తమా ఫీనోటైపింగ్, ఇమ్యునోథెరపీ, అలాగే ఎస్ పి టి, సి ఆర్ డి ఇమ్యునోక్యాప్ ఆధారిత ఖచ్చితమైన అలర్జీ డయగ్నోసిస్ వంటి అంశాలు ప్రధానంగా చర్చించామన్నారు మణిపాల్ హాస్పిటల్ పల్మనాలజీ విభాగం ఈ సమావేశంలో కీలక పాత్ర పోషించిందన్నారు. డాక్టర్ లోకేశ్ గుట్టా, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, టైప్ 2 సివియర్ ఆస్తమా, ఐ ఎల్ -5 ఆధారిత బయోలాజిక్స్‌పై ప్రసంగించారు. డాక్టర్ జి. ఉదయ్ కిరణ్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, అడ్వాన్స్డ్ లంగ్ ఫంక్షన్ అసెస్మెంట్, ఫంగల్ అలర్జీలు, ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ పద్ధతులపై వివరణాత్మకంగా వివరించారు. డాక్టర్ లోకేశ్ గుట్టా మాట్లాడుతూ అలర్జీ ఆస్తమా పిల్లలు, పెద్దలు రెండింటినీ ప్రభావితం చేస్తూ తరచు ఇన్‌ఫెక్షన్లు ఆసుపత్రి చేరికలకు దారితీస్తున్నాయన్నారు. ఖచ్చితమైన డయగ్నోసిస్, సమర్థమైన చికిత్సా విధానాలు, సివియర్ ఆస్తమా కోసం నూతన బయోలాజిక్స్ ప్రాధాన్యంపై చర్చించడానికి ఈ సమావేశం మంచి వేదిక అయిందన్నారు. ముందస్తు గుర్తింపు సమయానుకూల జోక్యం రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకం" అని పేర్కొన్నారు. సివియర్ ఆస్తమా మరియు ఫంగల్ ఎయిర్‌వే డిసీజ్‌పై మల్టీడిసిప్లినరీ ప్యానెల్ చర్చ కూడా కార్యక్రమాన్ని మరింత సమృద్ధిగా చేసిందన్నారు. చివరిగా, స్కిన్ ప్రిక్ టెస్టింగ్, యూస్టేసియన్ ట్యూబ్ బెలూన్ టెక్నిక్స్, లంగ్ ఫంక్షన్ టెస్టింగ్ పై ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు నిర్వహించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమానికి 2 సిఎంఈ క్రెడిట్ అవర్స్ లభించాయన్నారు. ఆధునిక అలర్జీ, శ్వాసకోశ చికిత్సలో మణిపాల్ హాస్పిటల్ విజయవాడ నేతృత్వాన్ని మరోసారి స్పష్టంచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ సందీప్ వివికే, డాక్టర్ జి లోకేష్, డాక్టర్ జీ ఉదయ్ కిరణ్, డాక్టర్ బి ఉదయ్ కిరణ్, డాక్టర్ ఉత్తం శర్మ తదితరులు పాల్గొన్నారు.